ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కరీంనగర్ fb.com/vaartha
PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100 పేజీలు : 8+16 వెల : 6.50

లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్
మణిపూర్‌లో మెరుగు పడుతున్న పరిస్థితి 5లో



## కాంగ్రెస్‌కే కన్నడిగుల
# మొగ్గు?
### ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు



బెంగళూరు, మే 10: కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్ ముగిసిన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి ≫2

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్ట్రాట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్‌నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

# పోలింగ్ ప్రశాంతం

### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి
### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం
### 23 మందిపై కేసులు నమోదు

బెంగళూరు, మే 10: కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతా దళ్ సెక్యులర్, ఆమ్ ఆద్మీపార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్ పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గచూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్ నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లుఉంటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో ≫2



బుధవారం హైదరాబాద్‌లో ఒ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

# మొదలైన ఎంసెట్..

### అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష
### 91.5 శాతం హాజరు
### 12 నుంచి 14 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: ఆతెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. బుధవారం అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను కొనసాగించారు. నేడు(గురువారం) కూడా పరీక్ష కొనసాగనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 1,15,292 మందిదరఖాస్తు చేసుకున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 91.33శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌లో 92.26 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ≫2

# 88.53%
## టెన్త్‌లో బాలికలే టాప్

### బాలురు 84.68%.. మొత్తం 86.6% ఉత్తీర్ణత
### జూన్ 14 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
### ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు
### ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబిత



బుధవారం హైదరాబాద్‌లో టెన్త్ ఫలితాలు విడుదల చేస్తున్న విద్యా మంత్రి సబిత

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 86.60 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లోనూ బాలికలే టాప్‌లో నిలిచారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహంచనున్నారు. ఎస్ఎస్‌సీ ఫలితాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎస్‌సీఈఆర్‌టీలో బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహించిన ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,84,370 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2621 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 30వేల మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల్లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని 18 కేంద్రాల్లో 25వేల మందితో నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షల ప్రారంభంలో రెండు సంఘటనలు జరిగినప్పటికీ విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకుండా పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు. కరోనా నేపథ్యంలో రాష్ట్రంలో నిర్వహించిన టెన్త్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉతీర్ణత సాధించారని తెలిపారు. రాష్ట్రంలో 86.60 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బాలికలు 88.53 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు ≫2

13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత 2లో



బుధవారం హైదరాబాద్ జలసౌధలో జరిగిన సమావేశానికి హాజరైన అధికారులు

# ఇక కేంద్రం వంతు!

### తెలంగాణ, ఎపి నీటి వాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్ఎంబి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10: కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్స్,వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. చైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీ మురళీధర్, ఏపీ జలవ నరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి ఇతర సభ్యులు,ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్,ఉద్యోగులు,సిబ్బందికి భత్యాలు,ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3 నెలలలోపు పూర్తి చేసి,వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఏవైనా ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ≫2

# మరో ఉగ్రవాది అరెస్టు

హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త: ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థ తరహాలో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు కుట్రలు పన్నిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన సలాం అలియాస్ సల్మాన్ (27) అనే మరో ఉగ్రవాదిని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌ ంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీంతో హైదరాబాద్‌లో రెండు రోజుల వ్యవధిలో ఆరుగురు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. మంగళవారం నా డు ఇదే హెచ్‌యుటి సంస్థకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు అరెస్టవడం తెలిసిందే. ఇందులో నగరంలోని ఓ బడా రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్‌ఓడి గా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి కూలీలుగా వున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వుండడం విదితమే. వీరి వద్ద నుంచి ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి జప్తు చేయగా, అనంతరం వీరిని మధ్యప్రదేశ్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా మంగళవారం నాడు తప్పించుకున్న సల్మాన్‌ను బుధవారం నాడు శివార్లలోని జవహర్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇతని వద్ద కూడా జీహాది సాహిత్యంతో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. ఇతడిని కూడా వెటనే భోపాల్‌కు తరలించారు. కాగా పోలీసులు అరెస్టు చేసిన సల్మాన్ ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వాడుగా తేలింది. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు కుటుంబంతో వలసవచ్చిన ఇతను జ వహర్‌నగర్‌లో వుండసాగాడు. మరోవైపు పోలీసులు అరెస్టు చేసిన తన భర్త సల్మాన్ అమాయకుడని అతని భార్య మీడియాతో వాపోయింది. తన భర్తకు ఎలాంటి ఉగ్ర వాద సంస్థతో సంబంధాలు లేవని ఆమె వెల్లడించింది.

# 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

### అరెస్టయిన వారికి షెల్టర్ ఇచ్చింది ఒవైసియే!
### కెసిఆర్‌కు దమ్ముంటే ఒఆర్ఆర్ లీజుపై సిబిఐ విచారణ జరిపించాలి:
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్



హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరం ఉగ్రవాదులకు షెల్టర్ జోన్‌గా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబులపైనే హైదరాబాద్ ప్రజలు నివసిస్తున్నారని, ఎప్పుడు ఏం జరుగుతందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎంఐఎం పార్టీ ఉగ్రవాదలుకు ఆశ్రయం ఇస్తుందన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యాదర్శి ఎస్.ప్రకాష్‌రెడ్డి, అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, సిహెచ్ విఠల్, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్‌లతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. మంగళవారం అరెస్టు అయిన హిజ్బు ఉత్ తహరీర్ సంస్థ ఉగ్రవాదులు దొరికారని, ఈ సంస్థ ఐసిఎస్ కన్నా ప్రమాదకరంగా మారిందన్నారు. రసాయన, జీవ ఆయుధాలతో దాడులు చేస్తూ భయోత్పాతం సృష్టిస్తున్న సంస్థ అన్నారు. ఒంటరిగానే ఎవరిపైనే దాడులు చేసి కలకసం సృష్టిస్తున్న సంస్థ ఇది. ఇలాంటి ప్రమాదకరమైన సంస్థకు హైదరాబాద్ షెల్టర్ జోన్‌గా మారడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తాము అనేక సందర్భాలలో పాతబస్తీలో రోహింగ్యాలకు షెల్టర్ జోన్‌గా మారిందని, మేం అనేక సందర్భాల్లో చెబుతూనే ఉన్నామన్నారు. అది ఈ రోజు నిజమైందన్నారు.

2016 జూలైలో ఐసిఎస్ ఉగ్రవాదులను అరెస్టు చేసిన సమయంలో ఓవైసి మాట్లాడుతూ వాళ్లకు బెయిల్ ఇప్పిస్తా, వాళ్ల తరుపున న్యాయ పోరాటం చేస్తానని అధికారికంగా ప్రకటించారన్నారు. ఆ రోజు బెయిల్ ఇప్పిస్తానన్న వ్యక్తే ఈ రోజు మెడికల్ కళాశాలలో ఉద్యోగమించి పెంచి పోషిస్తున్నాడన్నారు. జిహెచ్ఎంసిఎన్నికల సమయంలో తాను రోహింగ్యాలపై సర్జికల్ స్ట్రయిక్ చేస్తామంటే చాలా మంది మొరిగారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి, ఓట్లు పొందడానికి జిమ్మిక్కు చేస్తున్నారే తప్ప అలాంటిదేమి లేదని ట్విట్టర్ టిల్లు, ఓవైసి సోదరులు ఆనాడు మాట్లాడారు. ఐసిస్ ఉగ్రవాదులకు బెయిల్ ఇప్పిస్తానన్న ఓవైసి ఎట్లాండి వాడో ఆలోచించాలన్నారు. గతంలో ఐబి అధికారి అంకిత్ శర్మను 52 సార్లు పొడిచిన ఉగ్రవాదికి హైదరాబాద్‌లో షెల్టర్ ఇచ్చారన్నారు. పిఎస్ఐకి షెల్టర్ జోన్ ఎంఐఎం పార్టీ అన్నారు. రాజకీయాల కోసం ఎంఐఎ పార్టీ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుంటే ఓట్ల కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఇప్పటికే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌కు చెందిన పౌరులు వీసా గడువు ముగిసినా హైదరాబాద్‌లోనే మకాం వేసి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే అనుమానం ఉందన్నారు. నాడు డిప్యూటీ సిఎంగా, నేడు హోంమంత్రిగా ఉన్న వ్యక్తే రోహింగ్యాల కార్యక్రమాల వెళ్లారన్నారు. వాళ్లకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇపిస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో దాదాపు 500 మందికిపైగా రిటైర్డ్ అయిన వాళ్లకు సలహదారులుగా నియమించి వెయ్యికోట్ల ప్రజల సొమ్మును పంచిపెడుతున్నారన్నారు. ఇక్కడి ఉద్యోగాలను తీసుకుపోయి మహారాష్ట్రకు అప్పగిస్తున్నాడని, ఇక్కడి పైసలు తీసుకెళ్లి పంజాబ్ రైతులకు ఇస్తున్నాడన్నారు. ఇక పంచాయతీ సెక్రటరీల సమ్మెకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. వాళ్లది న్యాయబద్ధమైన డిమాండ్ అన్నారు. ప్రభుత్వం బెదిరించినా అదరకుండా ఉద్యమం చేస్తున్న వాళ్లకు హాట్సాఫ్ అన్నారు. మీకు ఏ ఆపదొచ్చినా బిజెపిగా అండగా ఉంటుందన్నారు.జూనియర్ పంచయతీ ≫2

# సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

### ఉపాధి అవకాశాలు పెంచుతాం: రేవంత్



హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ సభ విజయవంతం అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలను ఖాళీ చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి అసెంబ్లీకి ఒక ఐటిఐ కాలేజీ, ప్రతి పార్లమెంటుకు ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు. ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో సిపిఎస్‌లను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓబిసి, మహిళలు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు డిక్లరేషన్ ఉంటుందన్నారు. సెప్టెంబరు 17వ తేదిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని, అధికారంలోకి రాగానే సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఓబిసి జనగణన నిర్వహిస్తామన్నారు. రాజకీయ స్వార్థం కోసమే సమగ్ర సర్వేను కెసిఆర్ బయటపెట్టలేదన్నారు. సమగ్ర సర్వేను కెసిఆర్ ఎన్నికల కోసం ఉపయోగించుకున్నారన్నారు. కెసిఆర్ బిజెపి కోసం కర్నాటక ఎన్నికలలో పనిచేసారన్నారు. జెడిఎస్ కోసం కర్నాటకలో ఎంఐఎంను కెసిఆర్ నియంత్రన చేశారని, అక్కడ అసదుద్దీన్ ఓవైసి ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. కర్నాటకలో హంగ్ వస్తే బిజెపికి జెడిఎస్ మద్దతు ఇచ్చే విధంగా కెసిఆర్ వ్యూహ రచణ చేశారని, ఎంఐఎం ఓట్లు చీలిస్తే జెడిఎస్‌కు నష్టం జరుగుతుందని కెసిఆర్ భావించారన్నారు. కర్నాటక ఎన్నికలలో కెసిఆర్ వ్యూహాత్మక మౌనం పాటించారన్నారు. జెడిఎస్ కోసం డబ్బులు ఖర్చు చేశారన్నారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలనిన సాధ్యమవుతాయన్నారు. బడ్జెట్ అమలులో కెసిఆర్ ప్రాధాన్యత వేరు, కాంగ్రెస్ ప్రాధాన్యత వేరు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమానికి ప్రాధన్యత ఇస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ≫2

# ఆగని 'పంచాయతి' సమ్మె

### ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చినా పట్టించుకోని వైనం

హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులసమ్మె యధావిధిగా బుధవారం సైతం కొనసాగింది. మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది, సాయంత్రం 5గంటలలోపు డ్యూటీలో చేరకుంటే వారిని విధుల నుంచి తొలగిస్తామంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను, అల్టిమేటాన్ని వారు పట్టించుకోలేదు. యధావిధంగా సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారు. తమ డిమాండ్‌లను పరిష్కరించే వరకు తగ్గేది లేదంటూ సమ్మెలోనే ఉన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం నిబంధనలను ఉల్లంఘించడమే అంటే కాదు సబబమే అంటున్నారు. చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28, 2023 నుంచి సమ్మెకు వెళ్లారని, నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగడం వల్ల జెపిఎస్‌లు తమ ఉద్యోగాలలో కొనసాగే హక్కును కోల్పోయారంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం సాయంత్రం 5గంటలలోపు విధుల్లో చేరాలంటూ ఆదేశాలు జారీ చేసిప్పటికీ కార్యదర్శులు మాత్రం ససేమిరాఅంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తుందని కార్యదర్శులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. క్రమబద్దీకరణకు సంబందించి 13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తున్నారు. మరోవైపు మరొక సంవత్సరం తరువాతే క్రమబద్ధీకరణ అంటూ ≫2



కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న సిఎం బొమ్మై, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జోషి, మాజీ సిఎంలు యెడ్యూరప్ప, షెట్టర్, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు, శివకుమార్

# పోలింగ్ ప్రశాంతం

వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. చివరకు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67,28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు.పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184 మంది మహిళలు ఉన్నారు. మరొకరు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువ ఓటర్లు ఉంటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి,మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, డివ ఇసదానంద గౌడ, కాంగ్రెస్ వైపునుంచి మాజీ సిఎం సిద్ధరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్థరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా విడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చిఇంది. చిట్టాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటుచేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్చివేసారు. ప్రధాని మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇస్తూ విడియో విడుదలచేసారని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది. కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలోనే 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు. కొన్ని చోట్ల మధ్యాహ్నం మూడు గంటలు దాటేసరికి 52.03శాతం పోలింగ్‌నమోదయినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

**ఎన్నికల అధికారిపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మాసాబినాలా గ్రామంలో ఎన్నికల విదులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదుచేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్ యూనిట్లను ధ్వంసంచేసారని, మరో మూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలో నిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు. బళ్లారి జిల్లాలోని సంజీవరాయనకోటే వద్ద కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు తీవ్రస్థాయి ఘర్షణకు దిగితే పోలీసులు చెల్లాచెదురుచేసారు.

# ఎపిలో ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

**విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం జగన్ మంచి కబురు తెలిపారు.సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్లు ్లగానే జిల్లా హడ్ క్వార్టర్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు (హెచ్‌ఆర్‌ఏ)ను పెంచారు.ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లు పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి,భీమవరం,నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కుడా పెంచిన హెచ్‌ఆర్‌ఏ వర్తింపచేయనున్నారు. పెంచి హెచ్‌ఆర్‌ఏ ఇకపై 16శాతం ఉంటుంది. ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారు.గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు.అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది.ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది.ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్త వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి.తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించాయి.

# కాంగ్రెస్‌కే కన్నడిగుల మొగ్గు?

రెండోస్థానంలో నిలిచింది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లు ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

# 13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఉన్నాయి.రాష్ట్రంలోని ప్రైవేటు స్కూల్స్‌లో జీరో ఫలితాలతోపాటు.. 100శాతం ఫలితాలు కూడా వచ్చాయి. అయితే జీరో ఉత్తీర్ణత పాఠశాలలు ఇటు ప్రభుత్వంతోపాటు.. అటు ప్రైవేటులోనూ ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జీరో ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు మొత్తం 25 ఉన్నాయి. వాటిలో 13 ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 3ఎయిడెడ్ స్కూల్స్.. 13ప్రైవేటు పాఠశాలలు ఉండగా.. 9 జిల్లా పరిషత్ స్కూల్స్ ఉన్నాయి. ఇక 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు రాష్ట్రంలో 2793 ఉన్నాయి. వాటిలో ఎయిడెడ్ స్కూల్స్ 16, ఆశ్రమ పాఠశాలలు 38, బీసీ గురుకులాల్లో 89, కేజీబీవీల్లో 91, మోడల్ స్కూల్స్‌లో 38, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 21, మైనారిటీ గురుకులాల్లో 55, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 73, గిరిజన గురుకులాల్లో 24, ప్రైవేటు స్కూల్స్‌లో 1410, ప్రభుత్వ పాఠశాలలు 23, జిల్లా పరిషత్ పాఠశాలలు 915 ఉన్నాయి.

**మీడియంల వారీగా ఉత్తీర్ణత:** మీడియం వారిగా చూస్తే తెలుగు– 72.58 శాతం, ఇంగ్లీష్ – 90.50 శాతం, ఉర్దూ – 73.45 శాతం, ఇతర మీడియాల వారు 94.39 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

**సబ్జెక్టుల వారీగా:** సబ్జెక్టుల వారీగా చూస్తే ఫస్ట్‌లాంగ్వేజ్ –98.17 శాతం, సెకండ్‌లాంగ్వేజ్ –99.70 శాతం, థర్డ్‌లాంగ్వేజ్ – 98.45 శాతం, గణితం – 91.65 శాతం, జనరల్ సైన్స్– 93.91 శాతం, సోషల్ స్టడీస్ – 98.83 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# బాలికలే టాప్

ఏప్రిల్ 3 నుంచి 13 వరకు వార్షిక పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 11,458 పాఠశాలల నుంచి 5,04,398 మంది దరఖాస్తు చేసుకున్నారని.. వారిలో 4,91,862 మంది హాజరయ్యారని మంత్రి తెలిపారు. పరీక్షలకు హాజరైన వారిలో రెగ్యులర్ విద్యార్థులు 4,84,370 మంది ఉండగా.. వారిలో 4,19,460 మంది పాసయ్యారని చెప్పారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికలు 88.53 శాతం మంది.. బాలురు 84.68 శాతం మంది పాసైనట్టు తెలిపారు.

ప్రైవేటు విద్యార్థులు 7492 మంది హాజరు కాగా వారిలో 3335 మంది ఉత్తీర్ణత సాధించారని.. వీరిలో బాలికలు 47.73 శాతం కాగా.. బాలురు 43.06 శాతం ఉన్నారని చెప్పారు. జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఫెయిలైన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 2793 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారని.. 25 స్కూల్స్‌లో జీరో పాస్ పర్సంటేజ్ వచ్చినట్టు తెలిపారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవగా.. సిద్ధిపేట జిల్లా రెండో స్థానంలో ఉంది. వికారాబాద్ చివరి స్థానంలో ఉందన్నారు.

**ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు కలచి వేస్తున్నాయి: మంత్రి సబిత**

ఇంటర్‌లో ఫెయిలైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వార్తలను చూస్తుంటే మనసు కలచి వేస్తోందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి గద్గద స్వరంతో చెప్పారు. తొందరపడి అటువంటి నిర్ణయం తీసుకోవద్దని పిల్లలకు సూచించారు. భవిష్యత్ చాలా ఉందని.. ఇటువంటి నిర్ణయాలు తీసుకునే ముందు మిమ్మల్ని కని, పెంచి, ఇంత పెద్దచేసిన మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించుకోవాలని మంత్రి సూచించారు. టెన్త్‌లో ఫెయిలైన విద్యార్థులను గుర్తించి వెంటనే వారిని అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయాలని ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకుతోడుగా ఉండి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా వారిని తయారు చేయాలని మంత్రి సబిత సూచించారు. ప్రభుత్వ, జడ్‌పీ పాఠశాలల్లోని విద్యార్థులు కూడా గురుకుల స్థాయికి తీసుకుని వెళ్లేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని మంత్రి సబిత సూచించారు.

# ఇక కేంద్రం వంతు!

తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్ఎల్‌బీసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగం వాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటికప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు.

బోర్డు తరఫున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో

అవినీతిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఫర్ ఇంటర్నేషనల్ పాలసీ తీసుకుని వస్తామన్నారు. ప్రభుత్వ కాలం ఉన్నది ఆరు నెలలు, సోమేష్‌కుమార్‌ను కెసిఆర్ మూడు సంవత్సరాలు ఎలా నియమిస్తారనిన ప్రశ్నించారు. సలహాదారుకు కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు. 15శాతం మించి కేబినెట్ హోదా ఇవ్వడానికి అవకాశం లేదన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7205 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15
వర్జ్యం రా.07-58 ల 09-27
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన లున్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మొదలైన ఎంసెట్..

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఒక కేంద్రంలో పరిశీలించారు. ఎంసెట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరును తీసుకున్నారు. కొన్ని చోట్ల నిమిషం ఆలస్యంతో విద్యార్థులు రావడంతో అధికారులు వారిని పరీక్షకు అనుమతించక పోవడంతో.. ఏడ్చుకుంటూ వెనుతిరిగారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను నేడు కూడా కొనసాగించనున్నట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 14 వరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఆలస్యం కాకుండా త్వరగా పరీక్ష కేంద్రాలకు వచ్చేలా చూసుకోవాలన్నారు.

# 'పంచాయతి' సమ్మె

ప్రకటిస్తుంది. తెలంగాణ నూతన పంచాయతీరాజ్ చట్టం గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నియమించింది. 2019 ఏప్రిల్ 12న 9355 మందిని నియమించారు. మొదట 3సంవత్సరాల ప్రొబేషనరీ పిరియడ్‌గా టైమ్ విధించారు. ఆ తరువాత మరోక యేడాది పెంచుతున్నట్లు, ఆ తరువాత క్రమబద్ధీకరణ చేస్తామని సిఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ యేడాది ఆ సమయం కూడా పూర్తికావడంతో తమను క్రమబద్ధీకరణ చేయాలని సమ్మెకు దిగారు. అయితే తమను క్రమబద్ధీకరణ చేసే వరకు విధుల్లోకి చేరేది లేదని స్పష్టం చేస్తూ సమ్మెను కొనసాగిస్తున్నారు.

# 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

కార్యదర్శులంతా కష్టపడి పరీక్ష రాసి ఉద్యోగం తెచ్చుకున్నారన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. కరీంగనర్ పోలీసు కమిషనర్ సమ్మె చేస్తుంటే పోలీసులు బెదిరిస్తున్నారన్నారు. టెంట్ వేయనీయకుండా అరెస్టు చేస్తాం, ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని, సిపి సంగతి చూస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చేసి పోరాటాలను మరవద్దన్నారు.

ఓఆర్ఆర్ 30 సంవత్సరాల లీజుపై అవినీతి లేదు, సిబిఐ విచారణకు సిద్ధమన్న సుధీర్‌రెడ్డి వాఖ్యలపై మాట్లాడారు. దమ్ముంటే సిబిఐ విచారణ జరపాలని ప్రభుత్వానిక ఇలేఖ రాయాలన్నారు. చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలని డిమాన్డ్ చేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని, ఈ సారి ఫెయిల్ అయితే వచ్చేసారి ఎందుకు పాస్ కాకూడదనే పట్టుదలతో ముందుకు పోవాలని సూచించారు.



జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారాం అహిర్‌తో సమావేశమైన సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్

# జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌తో సిఎస్, డిజిపి భేటీ

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల జనగణన, సమస్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారాం అహిర్ హైదరాబాద్ పర్యటనకు విచ్చేశారు. ఆయన వెంట జాతీయ బిసి కమిషన్ సలహాదారు రాజేష్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఛైర్మన్ అహిర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకరోజు పర్యటన నిమిత్తం హైదరాబాద్ వచ్చిన అహిర్‌తో హరిత ప్లాజాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ బలహీనవర్గాల పథకాలను గూర్చి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రం బడుగు, బలహీనవర్గాలకు అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను గూర్చి తెలియచేశారు. అంతేకాకుండా ఓబీసీలకు రిజర్వేషనప్లు, రిజర్వేషన్లలో రోస్టర్ అమలును గూర్చి వెల్లడించారు. కాగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ఏర్పాటుచేసిన షీ టీమ్స్, పోలీస్ విభాగం చేపట్టిన వివిధ కార్యక్రమాలనుగు గూర్చి డీజీపీ అంజనీకుమార్ తెలియచేశారు. అదేవిధంగా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ గంగారంతో మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సీఎండీ, భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్, హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీల ఛాన్సలర్లు, డీడీ న్యూస్ రీజినల్ హెడ్ తదితరులు భేటీ అయ్యారు.

## జనాభా కంటే సెల్‌ఫోన్లు ఎక్కువ!

### 3.5 కోట్ల జనాభాకు 4 కోట్ల కనెక్షన్‌లు

### దేశంలోనే అత్యధికం: సిఎస్ శాంతికుమారి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనే టెలికాం సూచిలలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ముందుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత స్టేట్ బ్రాడ్‌బ్యాండ్ కమిటీ సమావేశంలో టెలికాం రంగంలో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఇంటర్ డిపార్ట్‌మెంట్ సమస్యలపై చర్చించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, ఐటి ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, ఆర్ అండ్ బి కార్యదర్శి శ్రీనివాసరాజు, పి అండ్ ఆర్ కార్యదర్శి సందీప్‌కుమార్‌సుల్తానియాతో పాటు బిఎస్ఎన్ఎల్ అధికారులు పాల్గొన్నారు. ఖదాపు 3.5కోట్ల జనాభాకు నాలుగు కోట్లకు పైగా మొబైల్ కనెక్షన్‌లతో టెలిసాంద్రత 107శాతం దేశంలో అత్యధికం అన్నారు. 97.7శాతం గ్రామాలు మొబైల్ కనెక్టివిటితో ఉన్నాయన్నారు. దేశంలో 5 జి ప్రారంభించిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. పెండింగ్‌లో ఉన్న రైట్ ఆఫ్ వే దరఖాస్తుల పరిస్థితిని సమావేశంలో సమీక్షించారు. 5 జి సేవలను వేగవంతం చేసేందుకు వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏ రకమైన తవ్వకాలనైనా ప్రారంభించేందుకు కాల్ బి ఫోర్ యు డిగ్ యాప్ ద్వారా ముందస్తు సమాచారం అందించిన తరువాత తవ్వకాలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని ఇంజనీరింగ్ విభాగాలు ముందుగా యాప్‌ను ఉపయోగించేలా అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వా ప్రధాన కార్యదర్శి కోరారు.

## జార్ఖండ్ నక్సల్స్ కాల్పుల్లో నగరవాసి మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 9, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలో నక్సలైట్లు నగరానికి చెందిన ఓ వ్యక్తిని కాల్చి చంపారు. హైదరాబాద్ కొత్తపేటలోని విజయపురికాలనీలోని సన్‌షైన్ అపార్ట్మెంట్లో వీ.శరత్‌బాబు(55) నివాసం ఉంటున్నాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో ఒరిస్సాలో జరిగిన ప్రాజెక్టు వర్క్‌లో కూడా ఇతను పనిచేశాడు. కాంట్రాక్టు వర్క్ విషయమై నాలుగు రోజుల క్రితం శరత్‌బాబు ఝార్ఖండ్ వెళ్ళాడు. కాగా మంగళవారం విధి నిర్వహణ నిమిత్తం వాహనంలో వెళ్తుండగా అతన్ని కాల్చి చంపారు. శరత్‌బాబుకు భార్య ఒక కొడుకు ఉన్నారు. మృతదేహాన్ని ప్రత్యేక విమానంలో అర్ధరాత్రి వరకు నివాసానికి తీసుకు వస్తున్నట్లు బంధువులు తెలిపారు. శరత్‌బాబు మృతితో స్థానికంగా విషాద ఛాయలు నెలకొన్నాయి.

# అయిదు, ఆరేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

● ప్రైవేటు కాలేజీల కంటే గురుకులాల్లోనే ఉత్తీర్ణత శాతం ఎక్కువ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 5, 6 ఏళ్లుగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉంటున్నారు. ఉత్తీర్ణతా శాతంలో సెకండియర్‌తోపాటు మొదటి సంవత్సరం ఫలితాల్లోనూ బాలికలే ముందుంటున్నారు. సెకండియర్ ఫలితాల్లో బాలుర కంటే బాలిలకల ఉత్తీర్ణత 15.97 శాతం ఎక్కువగా ఉండగా.. మొదటి సంవత్సరంలో 14.02 శాతం ఉత్తీర్ణత ఎక్కువగా సాధించారు. మొదటి సంవత్సరంలో 23 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. ఒక్కరి ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు. ఇక ద్వితీయ సంవత్సరంలో 46 మందిపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేయగా.. 11 మంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టారు.

**ఇంటర్ ఫలితాల్లో వివిధ గణాంకాలు**

మొదటి సంవత్సరంలో 4,82,675 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,97,741 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 61.68 శాతంగా నమోదు. వీరిలో బాలికలు 68.68 శాతం కాగా బాలురు 54.66 శాతంగా ఉన్నారు. ద్వితీయ సంవత్సరంలో 4,65,478 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 2,95,550 మంది పాసయ్యారు. వారిలో బాలికలు 71.57 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 55.60 శాతం పాసయ్యారు.

**గ్రేడుల వారీగా విద్యార్థుల వివరాలు**

ఏ గ్రేడ్ సాధించిన వారు మొదటి సంవత్సరంలో 1,75,505 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 1,91,698 మంది ఉన్నారు. అలాగే బి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 75,820 మంది కాగా ద్వితీయ సంవత్సరంలో 64,385 మంది ఉన్నారు. సి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 31,659 మంది ఉండగా ద్వితీయ సంవత్సరంలో 21,166 మంది ఉన్నారు. డి గ్రేడ్ సాధించిన వారు ఫస్టియర్‌లో 14,757 మంది ఉంటే ద్వితీయ సంవత్సరంలో 7784 మంది ఉన్నారు. కంపార్ట్‌మెంటల్‌లో 10,517 మంది పాసయ్యారు.

**యాజమాన్యాల వారీగా ఫలితాల వివరాలు..**

రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్‌ఫలితాల్లో ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థుల కంటే ప్రభుత్వ గురుకులాల్లో చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 54 శాతం ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీల్లో 92 శాతం, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 89 శాతం, బీసీ వెల్ఫేర్ గురుకులాల్లో 87 శాతం, మోడల్ స్కూల్స్ జూనియర్ కాలేజీల్లో 66 శాతం, కేజీబీవీ జూనియర్ కాలేజీల్లో 77 శాతం, గిరిజన గురుకులాల్లో 84 శాతం, మైనారిటీ గురుకులాల్లో 83 శాతం, ప్రైవేటు ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 46 శాతం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించారు.

**గ్రూపుల వారీగా ఉత్తీర్ణత శాతం**

మొదటి సంవత్సరం ఫలితాలు

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 2,07,752 | 1,57,773 | 75.94 |
| బైపీసీ | 1,00,336 | 64,358 | 64.14 |
| సీఈసీ | 98,600 | 37,449 | 37.98 |
| హెచ్ఈసీ | 11,294 | 3,408 | 30.18 |
| ఎంఈసీ | 14,674 | 8,927 | 60.84 |

**రెండవ సంవత్సరం ఫలితాలు**

| గ్రూపు | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| ఎంపీసీ | 1,65,708 | 1,20,515 | 72.73 |
| బైపీసీ | 1,11,275 | 75,040 | 67.44 |
| సీఈసీ | 1,11,765 | 52,807 | 47.25 |
| హెచ్ఈసీ | 10,263 | 4,792 | 46.69 |
| ఎంఈసీ | 19,557 | 11,729 | 59.97 |

**అయిదేళ్లుగా ఇంటర్ ఫలితాల వివరాలు..**

ఇంటర్(జనరల్) మొదటి సంవత్సరం ఫలితాలు

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 4,09,141 | 2,47,973 | 60.60 |
| 2020 | 4,31,358 | 2,63,463 | 61.07 |
| 2021 | 4,09,911 | 4,09,911 | 100 |
| 2022 | 4,14.380 | 2,68,763 | 64.85 |
| 2023 | 4,33,082 | 2,72,208 | 62.85 |

**ఇంటర్(జనరల్) ద్వితీయ సంవత్సరం ఫలితాలు**

| సంవత్సరం | హాజరు | ఉత్తీర్ణత | శాతం |
|---|---|---|---|
| 2019 | 3,82,529 | 2,48,412 | 64.94 |
| 2020 | 3,74,492 | 2,60,703 | 69.61 |
| 2021 | 4,07,684 | 4,07,684 | 100 |
| 2022 | 3,92,258 | 2,69,431 | 68.68 |
| 2023 | 3,80,920 | 2,56,241 | 67.27 |

# సిఎం ముఖ్యసలహాదారుగా సోమేశ్‌కుమార్ నియామకం



### పదవీకాలం మూడేళ్లు, కేబినెట్ ర్యాంక్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్(రిటైర్డ్)కు కీలక బాధ్యతలు అప్పగించారు. సోమేశ్‌కుమార్‌ను తన ముఖ్య సలహాదారుగా నియమించుకున్నారు. మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్య సలహాదారుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సోమేశ్‌కుమార్ మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. గతంలో ఆయన తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను హైకోర్టు తీర్పు మేరకు ఏపీకి కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన ఆంధ్రప్రదేశ్‌లో జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇక, ఇటీవలే సోమేశ్‌కుమార్ విఆర్ఎస్ తీసుకున్నారు. దీంతో సిఎం కెసిఆర్ ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన ఆయన 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి... రాష్ట్ర విభజన సమయంలో ఆయనను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటయించినా... సెంట్రల్ అడ్మినిస్ట్రేటీవ్ ట్రిబ్యునల్(క్యాట్) ఉత్తర్వుల మేరకు తెలంగాణలోనే కొనసాగారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. అయితే క్యాట్ ఉత్తర్వులను డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేయడంతో హైకోర్టు ఆయనను తక్షణం ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరో అవకాశం లేకపోవడంతో 2023 ఫిబ్రవరిలో ఆయన ఏపీ జీఏడీలో రిపోర్టు చేశారు. ఆ వెంటనే హైదరాబాద్‌కు వచ్చారు. ఏపీ ప్రభుత్వం కూడా ఆయనకు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. ఒక రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, మరో రాష్ట్రంలో అంతకంటే తక్కువ పోస్టులో పని చేయడానికి సోమేశ్ ఇష్టపడలేదు. ఆయన స్వచ్ఛంద పదవీ విరమణకు ఏపీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోద ముద్ర వేశారు. వాస్తవానికి సోమేశ్‌కుమార్‌కు 2023 డిసెంబర్ వరకూ సర్వీస్‌లో కొనసాగే అవకాశం ఉంది. కానీ తెలంగాణ ప్రభుత్వంలో మరో పోస్టులో కొనసాగడానికి వీలుగా ఆయన ముందుగా విఆర్ఎస్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటు డీవోపీటీ నిబంధనల ప్రకారం 30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసిన వవారు స్వచ్ఛంద పదవీ విరమణ చేస్తే... దానిని కేంద్రం ఆమోదించాల్సిన అవసరం లేదు. సదరు అధికారులు ఏ రాష్ట్రానికి కేటాయించిన వారు అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వమే విఆర్ఎస్‌ను ఆమోదించవచ్చు. సోమేశ్‌కుమార్ కూడా ఈ నిబంధనలను ఉపయోగించుకుని విఆర్ఎస్‌ను ఆమోదింప చేసుకున్నట్లు ఐఏఎస్ వర్గాల్లో చర్చ జరిగింది. ఇన్ని నెలల తర్వాత సోమేశ్‌కుమార్‌ను మళ్లీ తెలంగాణ ప్రభుత్వమే కీలక పదవి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి చీఫ్ సెక్రటరీగా పనిచేసిన రాజీవ్‌శర్మ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు పదవిలో కొనసాగుతున్నారు. అయినప్పటికీ సోమేశ్‌కుమార్‌కు ముఖ్య సలహాదారు పేరుతో కీలక పనులు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి ఉద్యమించిన తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఉద్యమ కారుల ఫోరం ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ చీమా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి నుంచి నెల రోజులపాటు జూన్ 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ ఫోరం ప్రతినిధులు, ఉద్యమకారులు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పిస్తారని చెప్పారు. సోమ వారం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం పలు వాగ్దానాలు చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీతోసహా ఇతర రాజకీయ పార్టీలు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారుడికి ప్రతినెల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ పథకాల్లో 20 శాతం కోటా ఉద్యమ కారులకు కేటాయించాలని, ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, ఉపాధ్య క్షులు జంగా సుదర్శన్, రవీందర్, శ్రీని వాస్‌గౌడ్, విష్ణు వర్ధన్, నరేందర్‌గౌడ్, కోలా జనార్ధన్, జెరు షాలెం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రదర్శిస్తున్న కోలా జనార్దన్, డాక్టర్ చీమా శ్రీనివాస్

# చీకోటి ప్రవీణ్‌కు ఇడి మరోసారి తాఖీదులు

### మరో ఇద్దరికి కూడా నోటీసులు

### 15న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** క్యాసినో నిర్వాహకుడు హైదరాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు మరోసారి తాఖీ దులు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని అందులో ఆదేశించారు. థాయ్ లాండ్‌లో ఇటీవల వెలుగుచూసిన గ్యాంబ్లింగ్ వ్యవహారంలో చీకోటి సహా 90 మంది వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా వున్నారు. వీరిలో కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులున్నారు. అక్కడి ఘటనలో వీరంతా అరెస్టు కావడం, బెయిలుపై విడుదల కావడం తెలిసిందే. కాగా ఈడీ అధికారులు చీకోటి ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు సంపత్, మాధవ రెడ్డిలకు కూడా నోటీసులు ఇచ్చారు. థాయ్‌లాండ్ ఘటనలో అక్కడ పట్టుబడ్డ వారంతా ఫెమా నిబంధనలను ఉల్లంఘించి నట్లు ఈడీ గుర్తించిందని సమాచారం. ఈ క్రమంలోనే ఇందులో కొందరిని విచారించేందుకు ఈడీ రెడీ అయినట్లు సమాచారం. వీరి విచారణ వారం పది రోజులకు పైగా సాగే వీలుందని సమాచారం.

# నోటిఫికేషన్ తరువాతనే అడ్మిషన్లు తీసుకోవాలి

- మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు ఇవ్వరాదు
- త్వరలో అనుబంధ గుర్తింపు పూర్తి
- మాటామంతిలో మంత్రి సబిత, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లను నోటిఫికేషన్ కంటే ముందుగానే తీసుకుంటే చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీలు పత్రికలు, ఛానల్స్‌లో ఇవ్వదలచిన ప్రకటనలకు సంబంధించి ముందుగానే ఇంటర్ బోర్డు ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. జూనియర్ కాలేజీలు కరపత్రాల ప్రచారానికి సంబంధించి.. అలాగే వాల్ రైటింగ్‌కు సంబంధించి కూడా తప్పనిసరిగా మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకో వాలన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల అనంతరం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ విలేకరులతో కొద్దిసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు ఇష్టానుసారంగా ప్రకటనలు ఇవ్వడానికి లేదని స్పష్టం చేశారు. మానిటరింగ్ కమిటీ అనుమతి లేకుండా ప్రకటనలు జారీ చేస్తే ప్రకటనలకు ఎంత ఖర్చు చేశారో అంతే మొత్తం ఫైన్ వేస్తామన్నారు. కాలేజీలు ప్రచారం చేసుకునే కరపత్రాలు, వాల్‌రైటింగ్ కోసం కూడా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. కాలేజీలకు సంబంధించిన వివరాలను.. అలాగే విద్యార్థి సాధించిన విజయాలను ప్రచారం చేయాలనుకుంటే.. ఆయా కాలేజీల కోడ్‌లను తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే విద్యార్థి విజయాలను ప్రచారం చేసుకునే క్రమంలో అతని హాల్‌టికెట్ నంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. అలాగే నీట్, జేఈఈ, ఎంసెట్‌లో తప్పకుండా ర్యాంకులు అంటూ ప్రచారం చేయరాదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే.. ఇంటర్ బోర్డున ఇబంధనల మేరకు వారికి తగిన పెనాల్టీతోపాటు ఇతర చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు సంబంధించిన అనుబంధ గుర్తింపు(అఫ్లియేషన్) త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీలకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన అనుబంధ గుర్తింపును పూర్తి చేసినట్టు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు సంబంధించిన గుర్తింపు ప్రక్రియ 40 శాతం పూర్తి అయిందని.. త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. జూన్ 1 నుంచి ఈ ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులను ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఇంటర్ అడ్మిషన్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని తెలిపారు. నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాతనే ఇంటర్ అడ్మిషన్ల ను చేపట్టాలని స్పష్టం చేశారు.

# జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయండి

### అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీకే దిక్కులేదా?

### సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను క్రమబద్ధీకరణ చేయాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం బహిరంగ లేఖ రాసారు. మీ ప్రభుత్వంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే హీనంగా మారిందన్నారు. వాళ్లతో గొడ్డు చాకిరి చేయించుకోవడం తప్ప, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రదర్శిస్తోందన్నారు. న్యాయంగా వారికి దక్కాల్సిన హక్కు అయిన ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గత 12 రోజుల నుంచి సమ్మె చేస్తున్న మీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదన్నారు. ఎంత సేపు రాజకీయాలే తప్ప జూనియర్ పంచాయతీ కార్యదర్శుల గోసను పట్టించుకునే సోయి లేకుండా పోయిందన్నారు. దేశంలోనే మా పంచాయతీలు ఆదర్శం అందుకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇస్తుందని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ గొప్పల వెనుక పగలనక, రాత్రనక కుటుంబాలను సైతం పట్టించుకోకుండా పంచాయతీ కార్యదర్శులు పడిన శ్రమ ఉందన్నారు. వారి కష్టంలో రాష్ట్రంలోన గ్రామపంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయన్నారు.

నూతన పంచాయతీ రాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం బాండ్ లేబర్ మాదిరిగా మూడేళ్ల ప్రొబేషనరీ పిరియడ్‌తో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 2019 నప్రిల్ 12న 9355 మందిని పలు రకాల షరతులను విధించి రూ.100రూపాయల బాండ్ పేపర్ మీద సంతకాలు తీసుకుని ఉద్యోగాలు తీసుకున్నారన్నారు. మూడు సంవత్సరాల పిరియడ్ 2022 నప్రిల్ 11న పూర్తయిందన్నారు. అయితే వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారి ప్రొబేషనరీ పిరియడ్‌ను పెంచుతున్నట్లు సిఎం హోదాలో అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. వారికి క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. నఅయతే ప్రొబేషన్‌ను యేడాది పెంచడ కోసం 2022 జూలై 17న తెలంగాణ రెగ్యులరైజేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్ యాక్టుకు విరుద్ధంగా జిఓనెం.26 ద్వారా జరాఈ చేశారు. పొడగించిన గడువు కూడా ఏప్రిల్ 11తో ముగిసిందన్నారు. గ్రామపంచాయతీలలో 56 రకాల విధులను అప్పగించి, 10 నుంచి 12గంటల పాటు వెట్టిచాకిరి చేయించుకున్నారన్నారు. ఇప్పటికే స్థానిక రాజకీయాల కారణంగా రాష్ట్రంలో 1500 మంది ఉద్యోగాలు వదిలేశారని, 44 మంది మృతి చెందారన్నారు. నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాల తరువాత గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించాలని, కానీ నాలుగు సంవత్సరాలు కావోస్తున్నా ఆ దిశగా మీ ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా చోద్యం అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకే దిక్కు లేకపోతే రాష్ట్రంలో పాలన ఉన్నట్లా లేనట్లా అంటూ ప్రశ్నించారు. తక్షణమే వారిని క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఆరునెలల ప్రసూతి సెలవులు, 90 రోజుల చైల్డ్‌కేర్ సెలవులు ఇవ్వాలంటూ లేఖలో పేర్కొన్నారు.

# జూన్ తొలి వారంలో రైతుబంధు విడుదల

### తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సాగుకు సంబం ధించి రైతు బంధు నిధులను జూన్ మొదటి వారంలో విడుదల చేయాలని తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి వానాకాలం సీజన్ ప్రారంభం అయ్యాక రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం నిధులను రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తోంది. ఈసారి వానా కాలం సీజన్ ప్రారంభానికి ముందే జూన్ తొలి వారంలోనే రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయా లని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.

# టాప్ మార్కులతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు

**మొదటి సంవత్సరంలో బైపిసిలో 434 మార్కులు.. ఎంపిసిలో 465 మార్కులు**

**సెకండియర్‌లో ఎంపిసిలో 991 మార్కులు.. బైపిసిలో 990 మార్కులు సాధించిన విద్యార్థులు**

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులు టాప్ మార్కులు సాధించి తామేమీ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల విద్యార్థులకు తక్కువ కాదని నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు గానూ ఎంపీసీలో 991 బైపీసీలో 990 మార్కులను సాధించారు. మొదటి సంవత్సరంలో ఎంపీసీలో 465 మార్కులను సాధించగా.. బైపీసీలో 434 మార్కులను సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులతోపాటు.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు తామేమీ తీసిపోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివిన విద్యార్థులు 99 శాతం మార్కులు సాధించి నిరూపించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ హుజూర్‌నగర్‌కి చెందిన ఎస్‌వి వైష్ణవీ దేవి ఎంపీసీలో 1000కి 991 మార్కులు సాధించింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భైంసాకు చెందిన జవేరియా ఫిర్‌దోస్ నిబా ఎంపీసీలో 1000 మార్కులకు గానూ 990 మార్కులను సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ న్యామలక్‌పేట్‌కి చెందిన మీనాక్షి 986 మార్కులను.. ఏఎస్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంతోషినగర్, ఖమ్మంకు చెందిన తప్పెట రోహిణి బైపీసీలో 1000కి 990 మార్కులను సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సొక్కయ్యగుట్ట, బీంగల్‌కు చెందిన నిచ్చమొల్ల సౌమ్య బైపీసీలో 1000కి 989 మార్కులు సాధించింది.

ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గోదావరిఖనికి చెందిన టేకు రజిత 1000కి 989 మార్కులు సాధించింది. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రాజేంద్రనగర్‌కు చెందిన వర్య మంజుల మంగియా చౌహాన్ 1000కి 973 మార్కులను సాధించాడు. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గరల్స్ సత్తుపల్లికి చెందిన దాసరి సిరి 1000కి 972 మార్కులను సాధించింది. మొదటి సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ బాయ్స్, పెద్దపల్లికి చెందిన ఉట్ల సాయి అమూల్య 470కి 465 మార్కులు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గరల్స్, ఫలక్‌నూమాకు చెందిన సైమా జమా 470కి 465 మార్కులు సాధించింది. బైపీసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఖమాన్‌పూర్‌కి చెందిన రాడారపు శ్రీనిధి 440కి 434 మార్కులను సాధించింది.

గవర్నమెంట్ జూనియరన కాలేజ్, గూడూరుకి చెందిన ఉప్పునూతల రుచిత 440కి 432 మార్కులు సాధించింది. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ తాండూర్‌కి చెందిన సైదా ఆసిఫియా హాష్మీ బైపీసీలో 440కి 432 మార్కులు సాధించింది. హెచ్ఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, హన్మకొండకి చెందిన కల్లా సందేష్ 500కి 487 మార్కులు సాధించాడు. సీఈసీలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నాంపల్లికి చెందిన సానియా 500కి 481 మార్కులు సాధించింది. మొదటి సంవత్సరంలో ఒకేషనల్ కోర్సులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గోదావరిఖనికి చెందిన కన్నూరి రాజలక్ష్మి 500కి 496 మార్కులు సాధించింది

# ప్రశాంతంగా ముగిసిన ఎఇఇ (అగ్రికల్చరల్, మెకానికల్) పరీక్షలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం కంప్యూటర్ బేస్డ్ విధానంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) పరీక్షను నిర్వహించింది. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్టు కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు. అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు. రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కింద, పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిభేదాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలిక మేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహానికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా? వర్గాలు, ముఠాలు, కక్షలు కార్పణ్యాలు, వెన్నుపోట్లు, వదలి సమిష్టిగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.

మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.



హెచ్.డబ్ల్యు.బీచర్

నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్టలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.



గాంధీజీ

## ప్రజావాక్కు



### కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం. దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం. కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం. ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది. అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు, ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాతగారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

### జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం, మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది. కోర్టు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు, మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం. ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు. ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం, 68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావవంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక పరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్‌ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్‌ఇ ప్రారంభించిన




కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఒలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్‌ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహా బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్ఠం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వ్, రక్షిత అడవులు, చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంఫాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసోం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసోం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు. ●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది. అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం. ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది, పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ విథౌట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌రఫాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లేటివ్, సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపోయింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘనిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానాల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయోజనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయోజనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోలీస్ స్టేషన్ ఆవరణలోనే బిజెపినేతపై ఎమ్మెల్యే దాడి!

**అమేథి,మే 10:** పోలీస్‌స్టేషన్ ఆవరణలోనే ఒక ఎమ్మెల్యే బిజెపి నేత భర్తపై భౌతిక దాడికి దిగిన సంఘటన సంచలనం కలిగించింది. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ బిజెపి నేత భర్త అయిన దీపక్‌సింగ్‌పైనే దాడికి దిగి తీవ్రంగా కొట్టిన విడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. మున్సిపల్‌ఎన్నికల్లో



బిజెపి భ్యర్థిగా ఉన్న రష్మిసింగ్‌భర్త దీపక్‌సింగ్‌లమధ్య పోలీస్‌స్టేషన్‌లోనే ఒకరిపై ఒకరు దూషణకు దిగారు. తదనంతరం ఒక్కసారిగా ఇరువురిమధ్య వైరం పెరిగిపోయింది. ఎమ్మెల్యే రాకేష్‌ప్రతాప్‌సింగ్ వచ్చీరావడంతోనే దీపక్‌సింగ్ చొక్కా పట్టుకుని కొడుతూ లాగుతూ పీకుతూ కనిపించారు. ఆయన అనుచరులుసైతం దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. దజనుకుపైగా పోలీసులు రాకేష్‌ప్రతాప్‌సింగ్‌ను, దీపక్‌సింగ్‌ను వేరుచేయడానికి ఎంతో శ్రమపడాల్సి వచ్చింది. అతికష్టంమీద ఇద్దరినీ వేరుచేసారు. ఈ సంఘటన అమేథి జిల్లాలోని గౌరిగంజ్ కొత్వాలి పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగింది. సమాజ్‌వాదిపార్టీ నాయకుడి వివరాలప్రకారం దీపక్‌సింగ్ స్టేషన్‌కు వచ్చీరావడంతోనే తిట్లపురాణం అందుకున్నాడని, అప్పటికే స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శనలో ఉన్న రాకేష్‌ప్రతాప్‌సింగ్ దీపక్‌సింగ్ తిట్లతో ఆగ్రహావేశాలతో ఊగిపోయినట్లు తేలింది. దీపక్‌సింగ్, ఆతని మద్దతుదారులు తన మద్దతుదారుల్లో కొందరిపై దాడిచేసి గాయపరిచారని అందుకుగాను పోలీసులు ఎలాంటిచర్యలు తీసుకోలేదని నిరసన తెలుపుతూ స్టేషన్‌వద్దప్రదర్శనకు దిగారు. ఈ నిరసనమధ్యలోనే దీపక్‌సింగ్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. సమాజ్‌వాదిపార్టీ ఎమ్మెల్యేని, ఆతని మద్దతుదారల్ని బహిరంగంగానే తిడుతూ కనిపించారు. దీనితో పరిస్థితిచేయిదాటిపోయింది. ఎమ్మెల్యే ఒక్కసారిగాదూకుడుగా వచ్చి దీపక్‌సింగ్‌పై దాడికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తం అయి ఇరువురినీ వేరుచేసి దీపక్‌సింగ్‌ను మరోవైపునుంచి బయటికి పంపించివేసారు. సీనియర్‌పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకరిపై ఒకరు దౌర్జన్యం చేసుకున్నారని, ప్రస్తుతానికి పరిస్థితిని చక్కదిద్దామని, చర్యలు తీసుకుంటామని, ఇరువైపులా కేసులునమోదుచేసినట్లు తెలిపారు.

# ఐదేళ్లుగా సమస్యల్లోనే సిఎం కుర్చీ

## ఏం ప్రభుత్వం ఇది, అంతర్గతపోరుతోనే కాలక్షేపం

## రాజస్థాన్‌ప్రభుత్వంపై ప్రధాని మోడీ చురకలు



**జైపూర్, మే 10:** రాజస్థాన్‌లో ఉన్న ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుస్తోందని, ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోడానికి పోటీపడుతున్నారని, ఇక రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ఏం పట్టించుకుంటారని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పార్టీకి చెందిన సొంత ఎమ్మెల్యేల ముఖ్యమంత్రిని విశ్వసించలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఒకరినొకరు అవమానించుకోడానికి పోటీపడుతున్నారని, ఐదేళ్లపాటుకూడా ముఖ్యమంత్రి కుర్చీ సమస్యలతో ఉంటే రాజస్థాన్ అభివృద్ధిని ఎవరు పట్టించుకుంటారని మోడీ ప్రశ్నించారు. రాజస్థాన్‌కాంగ్రెస్‌నేత మాజీ డిప్యూటిసిఎం సచిన్‌పైలట్ ముందురోజే విమర్శలుచేస్తూ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ నాయకురాలు బిజెపికి చెందిన వసుంధరరాజే సింధియా అని సోనియా గాంధీ కాదని ఎద్దేవాచేసారు. అంతేకాకుండా తాను పార్టీని ఎంతమాత్రం వీడబోనని, రాజస్థాన్ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను ఎంతమాత్రం దెబ్బతీయనని చెపుతూనే ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్‌పై విమర్శలదాడిచేసారు. అజ్మీర్‌నుంచి జైపూర్‌వరకూ జనసంఘర్ష్‌యాత్రను నిర్వహిస్తున్నట్లు కూడా ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వసుంధరరాజే సింధియా తన ప్రభుత్వానికి ఎంతోసాయం చేసారని, 2020లో కొందరు ఎమ్మెల్యేలతో సచిన్‌పైలట్ తిరుగుబాటుసమయంలో వసుంధర ఎంతో సాయంచేసారని అశోక్‌గెహ్లోత్ వ్యాఖ్యలు చేసారని సచిన్ ఈసందర్భంగా గుర్తుచేసారు. అయితే ఈవ్యాఖ్యలనే సాకుగా తీసుకుని ఏం ప్రభుత్వం నడుస్తోంది రాజస్థాన్‌లో అంటూ మోడీ ఎద్దేవాచేయడంతో వేదికపైనే ఉన్న ముఖ్యమంత్రి గెహ్లోత్ రాజస్థాన్ ఇపుడు మోడీ సొంతరాష్ట్రం గుజరాత్‌ను అధిగమించిందని, అభివృద్ధిపరంగా గుజరాత్‌తో తమకు పోటీలేదని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించేందుకు వచ్చిన మోడీకి స్వాగతం పలుకుతూనే రాజస్థాన్‌లో అభివృద్ధి శరవేగంగాజరిగిందన్నారు. రోడ్లు ఎంతో మెరుగ్గా ఉన్నాయన్నారు. రాజస్థాన్‌లో 5500 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించానని, రాజస్థాన్‌ప్రజలను అభినందిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లో ఆధునిక మౌలికవసరుల కల్పనకు తమ ప్రభుత్వం కృషిచేస్తున్నదన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలోచూసేవారికి ప్రతి అంశం ప్రతి కూలంగానే కనిపిస్తుందని మోడీ చెప్పారు. గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌లు కలిసి ప్రధానిమోడీకి ఎయిర్ పోర్టులో సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు వెళుతున్న రాజస్థాన్‌లో ప్రధానిమోడీ ఇప్పటికే మూడుసార్లు పర్యటించారు.

# విపక్ష ఐక్యకూటమికోసం బీహార్ సిఎం కసరత్తులు

## ముంబయిలో పవార్, థాకరేలతో భేటీ

**ముంబయి, మే 10:** ప్రతిపక్షపార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు బీహార్ జెడియు అధ్యక్షుడు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కసరత్తులు ముమ్మురం చేశారు. ఇప్పటికే రాహుల్‌గాంధీని, ఒడిస్సా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌ను కలిసిన జనతాదళ్ చీఫ్ తాజాగా ముంబయిలో మహారాష్ట్ర నేతలను కలిసి వారితో చర్చలుజరిపారు. శివసేన చీఫ్ ఉద్ధవ్‌థాకరేతోకలిసి మాతోశ్రీలో విందుకు హాజరయ్యారు. అంతకుముందే నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్‌పవార్‌నుకలిసి చర్చలు జరిపారు. దక్షిణముంబయిలోని సిల్వర్ ఓక్స్ నివాసంలో నితీష్ పవార్ ఇతర ఎన్‌సిపినేతలను కలిసి చర్చలు జరిపారు. భావసారూప్యతకలిగిన చిన్న పార్టీలన్నింటినీ ఏకంచేసేందుకు నితీష్‌కుమార్ సారథ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో అందరినీ ఒకే వేదికపైకితెచ్చి బిజెపికి గట్టిపోటీ ఇవ్వాలని నిర్ణయించారు. విపక్షాలు ఐక్యంచేసే కార్యాచరణతోపాటు వివిధ పార్టీలతో తనకున్న వైరుధ్యాలను కూడా ఈచర్చలతో పరిష్కరించుకుంటున్నారు. జెడియు ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కపిల్ పాటిల్‌మాట్లాడుతూ బిజెపి వ్యతిరేకంగాపోరాడుతున్న తమ నాయకుడు నితీష్‌కుమార్‌కు విపక్ష పార్టీలనుంచి అనూహ్యరీతిన ఆదరణ లభిస్తోందని వారంతా మద్దతిస్తున్నారన్నారు. 1977లో అన్ని కాంగ్రెస్సేతర పార్టీలు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఒక్కటయి పోటీ చేసారని, అత్యవసర పరిస్థితి నుంచి దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఆనాడు ఏకం అయ్యాయని, అదే తరహాలో ఇపుడు విపక్ష పార్టీలన్నీ కూడా రాజ్యాంగ పరిరక్షణకోసం బిజెపికి వ్యతిరేకంగా ఒక్కటవుతున్నాయన్నారు. విశేష పాలనానుభవంతోపాటు రాజకీయ అనుభవం కూడా ఉన్న తమ నాయకుకి రాజకీయంగా ఎలాంటి మచ్చలేదన్నారు. బీహార్ సిఎం ఒక్కరు మాత్రమే ఏవ్వరినయినాసరే ఏకం చేయగలరని, కాంగ్రెస్ పార్టీకూడా తమకూటమిలోప్రధానంగా ఉంటుందని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఎవరో ఒకరు నాయకత్వం వహించి విపక్ష కూటమికి సారధిగా ఉంటే తాము మద్దతిస్తామని ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్ వెల్లడించారు. అంతకుముందే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కాంగ్రెస్‌నేత సోనియా గాంధీ, రాహుల్, సమాజ్‌వాదిపార్టీ నేత అఖిలేష్‌యాదవ్‌లను కూడా కలిసిన నితీష్‌కుమార్ ఇపుడు ముంబయిలో శరద్‌పవార్, ఉద్ధవ్‌థాకరేలను కూడా కలిసి విపక్ష ఐక్యకూటమిపై చర్చలు జరిపారు.



# ప్రత్యేక న్యాయస్థానం ఎదుటకు ఇమ్రాన్ ఖాన్!

**ఇస్లామాబాద్, మే 10:** మాజీ ప్రధాని, పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌ను ఎట్టకేలకు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపర్చారు. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్ఎబి కోరింది. బుధవారం ఇస్లామాబాద్ పోలీస్ లైన్స్‌లోని ప్రధాన కార్యాలయంలోని కొత్త అతిథి గృహాన్ని న్యాయస్థానంగా మార్చేశారు. ఇక్కడ ఖాన్‌పై నమోదైన రెండు కేసులను విచారించనున్నారు. యాంటీ ఆకౌంటబిలిటీ కోర్టు నెంబర్ 1 ఈ న్యాయస్థానంలో జడ్జిగా మహమ్మద్ బషీర్ వ్యవహరించారు. గతంలో నవాజ్ షరీఫ్ కుమార్తె మరియంపై నమోదైన అవినీతి కేసులను ఈ న్యాయమూర్తే విచారించారు. అప్పట్లో ఆమెకు శిక్షపడింది. అల్‌ఖాద్రీ ట్రస్ట్ భూముల్లపై విచారణ సందర్భంగా ఖాన్‌ను 14 రోజులపాటు రిమాండ్‌కు ఇవ్వాలని ఎన్ఎబి లాయర్లు కోరారు. దీనిని ఇమ్రాన్ తరపున న్యాయవాద బృందం తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాదు తక్షణమే ఇమ్రాన్‌ను విడుదల చేయాలని కోరింది. అనంతరం న్యాయమూర్తి విరామం తీసుకున్నారు. వాస్తవానికి నేడు ఇమ్రాన్‌ను కలిసేందుకు న్యాయసలహా బృందానికి తొలుత అనుమతులు లభించలేదు. కానీ కొద్దిసేపటి తర్వాత ఖాన్‌ను కలిసేందుకు వారిని అనుమతించారు. ఇమ్రాన్‌ఖాన్ మరో కేసులో జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి హుమాయూన్ దిలావర్ ఎదుట కూడా హాజరుకానున్నారు. ప్రభుత్వానికి చెందిన బహుమతులు విక్రయించిన విషయంలో ఇమ్రాన్ ఎదుర్కొంటున్న ఆరోపణలపై ఇక్కడ విచారించనున్నారు. ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పిటిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు విచారణ కేంద్రం వద్ద గుమిగూడకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతోపాటు మీడియా ప్రతినిధులను కూడా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. మరోవైపు పిటిఐ ఉపాధ్యక్షుడు షా మహమూద్ ఖురేషి, కార్యదర్శి అసద్ ఉమర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో వీరు ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ వేయడానికి యత్నించారు. కానీ అంతకు ముందే ఉభయులను పోలీసులు అసద్ ఉమర్‌ను అరెస్టు చేశారు. ఇక పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో భారీ ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. దాదాపు 1000 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇక్కడ జరిగిన అల్లర్లలో దాదాపు 130 మంది పోలీసులు అధికారులు గాయపడ్డారు. అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు అరెస్టు చేశారు. ఓ అవినీతి కేసుకు సంబంధించి ఇస్లామాబాద్ హైకోర్టులో విచారణకు హాజరైన ఆయనను కోర్టు బయట అదుపులోకి తీసుకున్నారు. ఐఎస్ఐ కనుసన్నల్లోని సైన్యం తనను చంపడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన నేపథ్యంలో పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ అధినేత అయిన 70 ఏళ్ల ఇమ్రాన్‌ను అరెస్టు చేయడం గమనార్హం. ఆయన అరెస్టుతో దేశవ్యాప్తంగా విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఆర్మీ ప్రధాన కార్యాలయంపైనా ఇమ్రాన్ పార్టీ కార్యకర్తలు దాడి చేశారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి వైదరాబాద్,మే10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది కోలుకున్నారు. 1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.

# సామూహిక బహిష్కరణ, ఒక్కరు ఓటు వేస్తే ఒట్టు

## నాయకులనే తరిమిన గ్రామస్తులు

**బెంగళూరు, చామరాజనగర మే 10:** కర్ణాటకలో 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బుధవారం ఉదయం 7 గంటలకే పోలింగ్ మొదలైయింది. పలు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడి ఓటు వేస్తున్నారు. ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఎన్నికల అధికారులు పదేపదే మనవి చేస్తూనే ఉన్నారు. అయితే కర్ణాటకలోని చామరాజనగర జిల్లాలోని ఓ పోలింగ్ కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం వరకు ఒక్కరు కూడా ఓటు వేయలేదు. మీరు రాత్రి వరకు ఇక్కడే ఉన్నా ఎవ్వరూ వచ్చి ఓటు వేయరని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులకు వెళ్లిన సిబ్బంది బిత్తరపోయారు. చామరాజనగర జిల్లాలోని గుండ్లుపేట తాలుకాలో చిక్క ఎలచెట్టి అనే గ్రామం. గ్రామంలోని ప్రభుత్వ స్కూల్‌లో ఎన్నికల అధికారులు పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌లో పోలింగ్ విధులకు హాజరైన సిబ్బంది ఐదు మంది, సాయుధ పోలీసులతో పాటు బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు చెందిన ఏజెంట్లు కూర్చుని ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి గ్రామస్తులు వచ్చి ఓటు వేస్తారని పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది ఎదురు చూశారు. బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా ఒక్కరు కూడా ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌లోకి వెళ్లలేదు. పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బంది, ఎన్నికల అధికారులు గ్రామంలోకి వెళ్లి ఓటు వేయడానికి రావాలని గ్రామస్తులకు మనవి చేశారు. మా గ్రామంలో ఇంతవరకు ఒక్క పని జరగలేదని, తాగడానికి మంచినీరు లేదని, రోడ్లు లేవని, డ్రైనేజీలు లేవని, ఎన్నిసార్లు నాయకులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రమే మా గ్రామం ఇక్కడి నాయకులకు గుర్తుకు వస్తుందని, తర్వాత ఐదు సంవత్సరాలు ఈ పక్కకు కూడా చూడరని, అందుకే ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులు మండిపడ్డారు. మేము కచ్చితంగా ఓటు వేయమని గ్రామస్తులు తేల్చి చెప్పడంతో ఎన్నికల అధికారులు షాక్ తిన్నారు. అటవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో సరైన వసతులు లేవని నాయకులు అందరికి తెలిసినా వారు ఏ మాత్రం పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని చెప్పిన కొందరు నాయకులకు పోరారే పోరా అంటూ గ్రామస్తులు ఎదురుతిరగడంతో ఆ నాయకులు కాలికి పని చెప్పారని తెలిసింది.

# ఆసుపత్రిలో కస్టడీ నిందితుడి వీరంగం - చికిత్సచేస్తున్న యువ వైద్యురాలి హత్య

**కొల్లాం(కేరళ),మే 10:** కేరళలోని కొల్లాం జిల్లాలో 23 ఏళ్ల వైద్యురాలు కత్తిపోట్లకు గురై మరణించింది. జిల్లాలోని కొట్టారక్కర ప్రాంతంలోని ఆసుపత్రిలో పనిచేస్తున్న సమయంలోనే సస్పెండ్ అయిన ఒక స్కూలు టీచర్ నిర్వాకానికి వైద్యురాలు బలైపోయింది. కుటుంబసభ్యులతో జరిగిన ఘర్షణకు సంబంధించి అదుపులోనికి తీసుకున్న పోలీసులు ఆతడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు. కొట్టారక్కర పోలీసుల వివరాలప్రకారం సందీప్ అనే ఈ టీచర్‌కు కాలిపై గాయం అయింది. డాక్టర్ వందనాదాస్ ఆతడికి చికిత్సచేస్తున్న తరుణంలోనే ఒక్కసారిగా ఉద్రేకంతో రెచ్చిపోయి అక్కడున్న అందరిపైకి లంఘించాడు. ఒక కత్తెరను చేతితో పట్టుకుని అందరినీ బెదిరించసాగాడు. ఆతడు చేసిన కత్తెర గాయాలతో వందనదాాస్ చివరకు మృతిచెందింది. నిందితుడితో వచ్చిన పోలీసులకు సైతం గాయాలయ్యాయి. చికిత్సచేసిన వైద్యురాలిని వెంటనే ఒకప్రైవేటు ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అక్కడే చికిత్సపొందుతూ మరణించింది. యువ వైద్యురాలి మృతిపై ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈసంఘటన విచారకరమని, ఎంతో బాధించిందని



ఆయన అన్నారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. విధుల్లో ఉన్న హెల్త్‌వర్కర్లను హింసకు గురియేయడం ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని విజయన్ తెలిపారు. ఊఎంఎ, కేరళ ప్రభుత్వ వైద్యుల సంఘం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఈసంఘటన పట్ల నిరసన ప్రకటించారు. కేరళ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ సంఘటనపై వెంటనే స్పందించి వారం రోజుల్లోపు నివేదిక ఇవ్వాలని కొల్లాంజిల్లాఎస్పిని ఆదేశించింది. కేరళ వైద్యశాఖ మంత్రి వీణాజార్జి చేసిన వ్యాఖ్యలు మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టాయి. అనుభవం తక్కువ కావడంతో నిందితుడికి చికిత్స అందించేసమయంలో ఆమె భయపడిందని మంత్రిచేసిన వ్యాఖ్యలు ధుమారంరేపాయి. మంత్రి వ్యాఖ్యలు అర్థరహితమని, మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన ఒక నిందితుడు చేసిన దాడిని రక్షించుకోవడంలో అనుభవం ఉండాలా లేక వైద్యవృత్తిపరంగా అనుభవరాహిత్యమని మంత్రి చేసారా అని కేరళ పిసిసి చీఫ్ సుధాకరన్ ఆగ్రహం వ్యక్తంచేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు విడి సతీషన్ మాట్లాడుతూ వైద్యురాలిమృతి మొత్తంకేరళ సమాజాన్నే వణికించిందని అన్నారు.

# రాష్ట్రంలో మళ్లీ బిజెపికే కర్ణాటక ప్రజల తీర్పు

- 130స్థానాలతో మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం
- మాజీ సిఎం యెడియూరప్ప

**శివమొగ్గ, మే 10:** కర్ణాటక ప్రజల ఆశీస్సులతో తనకుమారుడు బిజెపి అభ్యర్థి బివై విజయేంద్ర 40వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తారని మాజీ సిఎం యెడియూరప్ప ప్రకటించారు. అంతేకాకుండా కర్ణాటకలో బిజెపి ప్రభుత్వమే రాబోతోందని భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని ఆయన అన్నారు. ఈసారి తమ పార్టీకి 125నుంచి 130 స్థానాలు వస్తాయని పూర్తి స్థాయి మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కర్ణాటక ఎన్నికలపై ప్రత్యేకశ్రద్ధచూపించారని అందుకు వారికి ధన్య వాదాలు చెపుతున్నట్లు పేర్కొన్నారు. యెడి యూరప్ప కుమారుడు లోక్‌సభ ఎంపి బివై రాఘ వేంద్ర మాట్లాడుతూ శివమొగ్గ పార్లమెంటు నియో జకవర్గంలోని అన్ని ఎనిమిది అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ బిజెపి అభ్యర్థులే భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. తన సోదరుడు విజయేంద్ర శికారిపురనుంచి పోటీలో ఉన్నారని, భారీ మెజా ర్టీతో గెలుస్తారని రాఘవేంద్ర చెప్పా రు. బిజెపి అభ్యర్థులు కేవలం ఒక్క శివమొగ్గలోనే కాకుండా అత్యధికస్థానాల్లో భారీ మెజార్టీతో గెలుస్తారని ఆయన ధీమా ప్రకటించారు. వర్షం వచ్చే సూచన లున్నందున ప్రజలు ముందుగానే పోలింగ్ కేంద్రా లకు వచ్చి ఓటు వేయాలని కోరారు.



తన తండ్రి ఎన్నికల రాజకీయాలనుంచి నిష్క్రమించినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లోక్రియాశీలకంగా ఉన్నారని, ఈ వయసులో కూడా ఆయన రోజుకు ఐదారు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకి 123 నుంచి 127 స్థానాలు వస్తాయని అన్నారు.

# మణిపూర్‌లో క్రమేపీ మెరుగవుతున్న శాంతిభద్రతలు

## గత రెండు రోజులుగా నమోదుకాని కొత్త ఘటనలు

**ఇంఫాల్, మే 10:** హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో పరిస్థితి నెమ్మదిగా మెరుగుపడుతోంది. గత రెండురోజులుగా రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి హింసాత్మక ఘటనలు వెలుగులోకి రాలేదు. ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, చురాచంద్‌పూర్, జిరిబామ్ సహా 11 ప్రభావిత జిల్లాల్లో



ఉదయం 5 గంటల నుండి ఆరు గంటల పాటు కర్ఫ్యూను సడలించినట్లు అధికారులు చెప్పారు. మే 9న ఈ జిల్లాల్లో 4 గంటల పాటు కర్ఫ్యూను సడలించారు. మెజారిటీ మెయితీ కమ్యూనిటీ షెడ్యూల్డ్ తెగ హోదా కోసం పోరాడుతోంది. ఈ క్రమంలో మణిపూర్‌లో జరిగిన హింసలో దాదాపు 60 మంది చనిపోయారు. సుమారు 231 మంది గాయపడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అధికారులు వివరాల ప్రకారం చురాచంద్‌పూర్ నుంచి 2,500 మంది బాధితులు, సరిహద్దు పట్టణం మోరేలో చిక్కుకుపోయిన 500 మందిని ఇంఫాల్‌కు తీసుకువచ్చారు. హింసాత్మక ఘటనల్లో 60 మంది మృతి చెందినట్లు సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. 30,000 మందికిపైగా నిరాశ్రయులయ్యారని చెప్పారు. వారిలో 26,000 మందిని వారి వారి జిల్లాల వెలుపల సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చెప్పారు. 4,000 మంది ప్రజలు తమ ఇళ్లకు సమీపంలో సహాయక శిబిరాల్లో ఉన్నారని మంత్రి సపమ్ రంజన్ సింగ్ వెల్లడించారు. మరో 26,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారిలో చాలా మంది తమ బంధువుల ఇళ్లలో తలదాచుకున్నారని మంత్రి సపమ్ రంజన్‌సింగ్ వివరించారు. మొత్తం 128 కంపెనీల బలగాలు, అస్సాం రైఫిల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌ను కొనసాగించాయి. 24 గంటలూ వైమానిక నిఘా నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి హింసకు తావు లేకుండా పోయింది. పరిస్థితి మరింత మెరుగపడ్డాక ఆంక్షలను సడలించే అవకాశం ఉంది.

# ద్రవ్యోల్బణంపై ప్రశ్నించే హక్కు మీకు లేదు

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**బెంగళూరు, మే 10:** దేశంలో ధరల పెరుగుదల నియంత్రణకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. యుపిఎ ప్రభుత్వ హయాంలో దేశంలో ద్రవ్యోల్బణం తీరును ప్రస్తావించిన ఆమె, ధరల పెరుగుదలపై ప్రశ్నించే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బెంగళూరులో ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో స్పష్టమైన మెజార్టీతో తమ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని నిర్మలా సీతారామన్




ఆశాభావం వ్యక్తంచేశారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహిస్తోన్న నిర్మాలా సీతారామన్, జయనగర్ అసెంబ్లీ సెగ్మెంటులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ద్రవ్యోల్బణాన్ని తగ్గించేందుకు మోడీ ప్రభుత్వం 2014 నుంచి చర్యలు తీసుకుంటోంది. కర్ణాటకలో ముఖ్యమంత్రి బొమ్మై కూడా పెట్రోల్‌పై రెండుసార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. ద్రవ్యోల్బణం విషయానికి వస్తే నేను ప్రజలతోనే ఉంటాను. అవి మరింత తగ్గాల్సి ఉంది. కానీ ఈ అంశంపై విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు మాత్రం లేదు. వాళ్ల గత యుపిఎ ప్రభుత్వాన్ని గుర్తుచేసుకోవాలి అని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నప్పటికీ, ఎన్ని స్థానాల్లో బిజెపి విజయం సాధిస్తుందని అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పేందుకు తను నిరాకరించారు.

# విజయపుర నియోజకవర్గంలో దొంగ ఓటర్లు

## బిజెపి అభ్యర్థి కోసమేనని చెపుతున్న కాంగ్రెస్ నేతలు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు బుధవారం జరుగుతున్న పోలింగ్‌లో బోగస్ ఓటర్లను గుర్తించి కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుకున్నారు. వీరంతా చిచోలినుంచి విజయపురాకు వచ్చి దొంగ ఓట్లు వేసేందుకుప్రయత్నించారని వారు ఆరోపించారు. విజయపుర బిజెపి ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ యత్నాల్ మద్దతుదారులు వీరందరినీ తీసుకొచ్చారని ఆరోపించారు. అనేకమంది తాము విజయపురకు చించోలినుంచి బస్సుల్లో వచ్చామని, ఓట్లువేసేందుకే వచ్చినట్లు చెప్పారు. ఈ విడియో క్లిప్‌లన్నింటినీ సోషల్‌మీడియాలో వైరల్‌చేసారు. ముందురోజు రాత్రే మమ్మల్ని విజయపుర నగరానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాత్రి మొత్తం తాము ఇక్కడే ఉన్నామమని తెలిపారు.



కాంగ్రెస్ కార్యకర్తలు వీరందరినీ పట్టుకుని పోలీసులకు అప్పగించి వెంటనేకేసులునమోదుచేయాలని డిమాండ్‌చేసారు. ఎన్నికల సంఘానికిసైతం వారు ఫిర్యాదులుచేసి అభ్యర్థిపైనా పార్టీ నేతలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేసారు. కర్ణాటకలో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా సాగుతున్న సంగతి తెలిసిందే. బిజెపి, కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలు వేటికవే పోటాపోటీగా ప్రచారంచేసాయి. ఉదయం ఏడుగంటలనుంచి పోలింగ్‌ప్రారంభం అయింది. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్‌ప్రశాంతంగానే సాగుతోందన్నారు.

# ప్రపంచదేశాల్లో 68.80 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.72 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 10:** ప్రపంచదేశాల్లో కరోనా పెరుగుతున్న కేసులు ఇప్పటికీ వెలుగులోకి వస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లోనే ఈ కేసుల పెరుగుదల ఎక్కువగా ఉంది. ఒమిక్రాన్, ఇతర ఉపవేరియంట్లు హాల్‌చల్‌చేస్తుండటంతో ఆయా దేశాల్లోని పౌరులు మరింతగా గాభరా చెందుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.80 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.72 లక్షలమందిచనిపోయారు. మరో 39,051 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6325 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.58 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.60కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,658 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.86 కోట్లకుపైగా నమోదుకాగా 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,919 మందిపరిస్థితి విషమంగా ఉంది.

# లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్

## రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశం

**వాషింగ్టన్, మే 10:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ రచయిత్రిని ఆయన లైంగికంగా వేధించాడని న్యూయార్క్ జ్యూరీ తేల్చింది. ఆమెకు పరిహారంగా 5 మిలియన్ డాలర్లు అంటే రూ.410 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరో సారి పోటీ చేయాలనుకుంటన్న ట్రంప్‌కు పెద్ద షాక్ తగిలినట్లయింది. 1996లో మాన్‌హటన్ అవెన్యూలోని అగ్జరీ బర్గ్‌డార్ఫ్ గుడ్ మ్యాన్ స్టోర్‌లో ట్రంప్ తనపై అత్యాచారానికి పాల్పడ్డారని ప్రముఖ రచయిత్రి ఇ.జీన్ కరెల్ ఆరోపించారు. ఆపై తనను లైంగికంగా వేధించాడని తెలిపారు. 2019లో ఓ సారి తన గురించి అసభ్యంగా మాట్లాడి ప్రతిష్టకు భంగం కలిగించారని పరువునష్టం పటిషన్ దాఖలు చేశారు. ట్రంప్‌పై భయంతోనే తాను 20 యేళ్లకుపైగా ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడలేకపోయానన్నారు.

# ఝార్ఖండ్‌లో తెగబడిన దుండగులు

## మైనింగ్ కంపెనీకి చెందిన తెలంగాణ అధికారి మృతి

**రాంచీ, మే 10:** ఝార్ఖండ్‌లో ఓ అటవీ ప్రాంతంలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణకు చెందిన మైనింగ్ అధికారి వీరగంధం శరత్‌బాబు (60) మృతి చెందారు. ఎపి బిజెపి నేత, మాజీ ఎంపి సిఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కంపెనీ నిర్వహిస్తున్న బొగ్గు గనిలో శరత్‌బాబు పనిచేస్తున్నారు. నిజానికి ఆయన ప్రతిరోజు బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో ప్రయాణిస్తారు. సాధారణ వాహనంలో కార్యాలయానికి వెళుతుండగా ద్విచక్ర వాహనంపై వెంబడించిన దుండగులు హజారీబాగ్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో కాల్పులు జరిపారు. శరత్‌బాబు, ఆయన అంగరక్షకుడు రాజేంద్ర ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా శరత్‌బాబు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లాకు రెండో స్థానం

### బాలికలదే పైచేయి, 98.65 శాతం ఉత్తీర్ణత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మరో సారి సత్తా చాటి రాష్ట్రంలో రెండో స్థానం దిక్కించుకుంది. గత యేడు టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా ఈ యేడు ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. గత యేడాది కంటే ఈ యేడు 1.4 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 14,177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13,985 మంది విద్యార్థులు పాసై 98.65 ఉత్తీర్ణత సాధించారు. 7,053 మంది బాలురులకు గానూ 6,927 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 7,124 మంది బాలికలు పరీక్షలు రాయగా 7,058 ఉత్తీర్ణత సాధించారు. బాలురులు 98.21 శాతం, బాలికలు 99.07శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ ఫలితాల్లో సైతం బాలికలతే పై చేయి నిలిచింది. కాగా మంత్రి తన్నీరు హరీష్‌రావు పదోతరగతిఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరి చిన విద్యార్థులను అభినందించారు. టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట రెండో స్థానం సంగారెడ్డి మూడో స్థానంలో నిలువడం సంతోషంగా ఉందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో టాప్-2గా రాష్ట్రం

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. వివిధ విదేశాలకు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతులు చేయడంలో అగ్ర స్థానంలో మహారాష్ట్ర ఉండగా, తదుపరి స్థానం తెలంగాణకు దక్కింది. వ్యవసాయ రంగం, ఉత్పత్తుల ఎగుమతులపై కేంద్రం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. వ్యవసాయ ఎగుమతులు రాష్ట్రం నుండి భారీగా పెరుగుదల నమోదైంది. ఉత్పత్తుల ఎగుమతులు 40 శాతానికి పెరిగి 10 వేల కోట్ల రూపాయల మేర మార్క్‌ను దాటడం విశేషం. తెలంగాణలో 2017-18 సంవత్సరంలో 5 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2021-22 సంవత్సరం నాటికి అది 10 వేల కోట్ల రూపాయలకు పెరిగాయి. తెలంగాణ నుండి జరిగే ఎగుమతుల్లో ప్రధానంగా సుగంధద్రవ్యాలు, తృణ ధాన్యాలు, పత్తి, మాంసం తదితర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో 2021-22 సంవత్సరంలో 3,055 కోట్ల రూపాయల విలువైన పత్తి, 1,936 కోట్ల రూపాయల విలువైన సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీలు, 1,480 కోట్ల రూపాయల మేర తృణ ధాన్యాలు, 268 కోట్ల రూపాయల మాంసం ఎగుమతులు ఉన్నాయి.

## చుక్కలు చూపుతున్న జీలకర్ర

### కిలో రూ. 560కు చేరిన ధర

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రతీ ఇంట్లో తప్పనిసరిగా వినియోగించే సుగంధద్రవ్యం జీలకర్ర ధర సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్‌లో పాటు, తెలంగాణలో జీలకర్ర ధర క్వింటాలు 56వేల రూపాయలకు చేరింది. అదే కిలో లెక్కన చూస్తే 540 రూపాయల నుండి 560 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. దేశంలో జీలకర్ర సాగు అశించిన స్థాయిలో లేకపోవడంతోపాటు, విదేశాలు సైతం దీన్ని దిగుమతి చేసుకోవడంలో పోటీ పడుతుండటంతో ధరలు పెరుగుదలకు కారణమైనట్టు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీనికి తగినట్లుగా దేశీయంగా ఉత్పత్తి అవుతున్న జీలకర్రకు ఫ్రీ బల్ మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉంది. ముఖ్యంగా గత మూడు వారాల్లో దేశం నుండి 300 నుండి 350 కంటెయినర్ల జీకర్రను చైనా దిగుమతి చేసుకుంది. అలాగే బంగ్లాదేశ్ కూడా గణనీయమైన స్థాయిలో జీలకర్రను కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా జీలకర్ర పంట ఉత్పత్తిలో 70శాతం వాటా భారత్‌ది కావడం విశేషం. దేశంలో జీలకర్ర గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎక్కువగా సాగవుతుంది. సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి కేంద్రమైన గుజరాత్‌లో హోల్‌సేల్ ధర క్వింటాలుకు 56వేలరూపాయలకు ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తర్వాత అధికంగా సాగుచేసే రాజస్థాన్‌లో వర్షాల కారణంగా జీలకర్ర ఉత్పత్తి తగ్గిందని అంటున్నారు. ఈఏడాదిలో దేశంలో ఉత్పత్తి తగ్గడమే కాకుండా, ఇదే సమయంలో ఎగుమతులు పెరగడంతో జీలకర్ర ధరలు పెరుగుదలకు కారణమంటున్నారు.



## అమల్లోకి విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ

### ప్రారంభించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** గడప గడపకూ ఆర్టీసీ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చే విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ఎండి ఎండి సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం ఈ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తద్వారా ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు దీన్ని అమలు చేస్తున్నామన్నారు. తొలి విడతలో రాష్ట్రంలో 1,730 మంది ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. వీరే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లని తెలిపారు. శుభకార్యాలకు అద్దె బస్సుల బుకింగ్, తిరుమల, కార్గో ద్వారా సరుకు రవాణా తదితర వాటిని ప్రజలకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. రద్దీగా ఉన్న సమయాల్లో డిపో మేనేజర్లతో సమన్వయం చేసుకుని బస్సులను నడిపేస్తూ ఓటర్ పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ విశ్వసనీయతను పెంచేలా పనిచేస్తేనే స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. సంస్థను ప్రజలకు మరింతగా దగ్గర చేయాలని సూచించారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విలేజ్ బస్ అధికార్లను గుర్తిస్తున్నారు.

## విశ్రాంత ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధం

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారులను ప్రభుత్వం సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. రాజ్యాంగానికి విధేయులైన ఉన్నతాధికారులు రాజకీయ నాయకులకు విధేయులుగా మారడం అంటే ఆదేనని ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బుధవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో 12 మంది వరకు ఉన్నతాధికారులు పదవీ విరమణ తరువాత సర్కారు సలహాదారులుగా నియమించబడ్డారని, వీరందరికి కేబినెట్ ర్యాంక్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. సగటున ఒక సలహాదారుడికి నెలకు అన్ని ఖర్చులు కలిపి 50 లక్షల రూపాయల వరకు ప్రజాధనం ఖర్చవుతుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఉన్నతస్థానాల్లో ఉండి పదవీ విరమణ చేసిన వారిని పదవీ విరమణ తరువాత సలహాదారులుగా తీసుకోవడం వల్ల ఉద్యోగార్థులకు సర్కారుకుంటే తప్పుడు సంకేతం ఇచ్చినట్లవుతుందని ఆయన వెల్లడించారు. మీరు మాకు విధేయులుగా వుంటే పదవీ విరమణ చేశాక మీకు సలహాదారులుగా నియమించి కేబినెట్ హోదా ఇస్తామని ఉన్నతాధికారులకు సర్కారు చెబుతున్నట్లుగావుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదవీ విరమణచేసిన పలువురు చీఫ్ సెక్రెటరీలు, డిజిపిలు సలహాదారులుగా నియమించబడ్డారని, 2015 మే రెండవ తేదీన సర్కారు జారీ చేసిన జిఓ నంబర్ 55 ప్రకారం ఇది చెల్లదని పద్మనాభ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జిఓను ప్రభుత్వమే ఉల్లంఘించిందని ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. ఎపిలో పెద్ద సంఖ్యలో సలహాదారుల నియమించడంపై ఆ రాష్ట్ర హైకోర్టు మండిపడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. లెక్కకుమించిన మందిని సలహాదారులుగా నియమించుకుంటూ పోతే చివరకు కలెక్టర్లు, తహసీల్దార్లను కూడా సలహాదారులుగా నియమించాల్సి వుంటుందని ఎపి హైకోర్టు చెప్పడాన్ని ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణచేసిన ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమిస్తూపోతే దాని ప్రభావం పాలనపై కచ్చితంగా వుంటుందని, దీనివల్ల పట్టభద్ర పాలన, అవినీతికి అడ్డుకట్ట వంటివి కనుమరుగవుతాయని ఆయన తెలిపారు.

## సోమేష్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి : భట్టి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** ఉద్యోగ విరమణ చేసిన సోమేష్‌కుమార్ కు మళ్లీ సిఎం ముఖ్య సలహాదారుడిగా నియమించడం సరికాదని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రంగారెడ్డిజిల్లా మామిడిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం పాదయాత్ర సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఐఎఎస్‌లు ఏ రాష్ట్రానికి కేటాయిస్తే అక్కడికి వెళ్లి పనిచేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని, అయితే సోమేష్‌కుమార్ ఏపీకి వెళ్లకుండా విఆర్‌ఎస్ తీసుకుని ముఖ్యమంత్రి వద్ద సలహాదారుడిగా చేరడంలో దురుద్దేశం ఉందని ఆయన అన్నారు. ధరణి తతీసుకువచ్చిన తరువాత పార్ట్ బీలో ఉన్న భూములను దిగమింగడానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, భూబకాసురులకు సోమేష్‌కుమార్‌లాంటి అధికారులు ఉపయోగపడుతున్నారని ఆయన ఆరోపించారు. పేదలకు కాంగ్రెస్ ఎపార్టీ ఇచ్చిన భూములను ధరణి పేరుతో లాక్కుంటున్నారని, దానితో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్క ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములు లాక్కున్నారని ఆయన వివరించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దలు చేసే భూముల దోపిడీలోసూత్రధారి, పాత్రధారిగా సోమేష్‌కుమార్ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బ్యూరోక్రాట్స్ ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసు కురావడానికి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని, అవినీతికి పాల్పడి ప్రజలను ఇబ్బందిపెట్టే విధంగా పథకాలు తీసుకురావద్దని ఆయన అన్నారు. సోమేష్‌కుమార్ సిఎస్‌గా ఉన్న సమయంలో ప్రైవేటు వ్యక్తులకు క్లియరెన్స్ చేసిన ప్రభుత్వ భూముల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తామని ఆయన వివరించారు. అవసరమైతే రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయనఅన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ఉచ్చులోకి దింపుతున్నారని వ్యాఖ్యలు చేసిన మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస యాదవ్‌లు సెక్యూరిటీ లేకుండాయూనివర్శిటీలకు వెళ్లి వస్తే నిరుద్యోగుల బాధ ఏమిటో తెలుస్తుందని అన్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీగురించి మాట్లాడే స్థాయి తలసానికి లేదన్న విషయం గ్రహించాలని భట్టి విక్రమార్క విమర్శించారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తొలగిస్తామనడం సరికాదు

### ప్రభుత్వంవారిని రెగ్యూలరైజ్ చేయాలి : బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త::** గత 13రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను విధుల నుంచి తొలగిస్తామని అనడం సరికాదని ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో పంచాయితీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ సెక్రటరీల సమ్మె న్యాయమైందన్నారు. వీరిని ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. తర్వాత జీవో 26ద్వారా మరో సంవత్సరం పొడిగించి ఉత్తర్వులు జారీ చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఏఒక్కరినీ రెగ్యూలర్ చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో పంచాయతీ రాజ్ కార్యదర్శులు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని తమ న్యాయమైన డిమాండ్లకై సమ్మె చేస్తే తప్పా అని అన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమాల ద్వారానే తెలంగాణ తెచ్చారని అదే ఉద్యమాలను అణిచివేయడం న్యాయమా అని ప్రశ్నించారు. మూడేళ్లపాటు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎన్నో ఒత్తిడులు ఎదర్కొంటూ సుమారు




తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరలు

50రకాల విధుల నిర్వహిస్తూ ఎన్నో జాతీయ అవార్డులు తీసుకురావడం జరిగిదన్నారు. వెంటనే సిఎం కెసిఆర్ స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ గ్రేడ్‌ఫోర్ ఉద్యోగులుగా గుర్తించి నాలుగు సంవత్సరాల సర్వీసును కలుపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, రాఘవ, జోషి, వేముల రామకృష్ణ, పగిడాల సుధాకర్, నిఃల్, తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ నాయకులు ఆకారం సురేష్, కృష్ణంరాజు, గిరిబాబు, శ్రీనివాస్, వినయ్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### పంచాయతీ కార్యదర్శులపై ఇంత కఠిననిర్ణయాలా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



ప్రభుత్వ ఉత్తర్వులను వినిపిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,బ్యూరోప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, జిల్లా స్థాయి క్యాడర్ పోస్టులని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని, మళ్లీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డూరంగా ఉందని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి చదువు వస్తదా, రాదా తెలువదని కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శికి చదువు రావాలే కదా..అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఎమ్మెల్సీ చదివి వినిపించారు. రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నా నాలుగేళ్లు గడిచినా అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థ తొలగిస్తారని భావించినా నిరాశే ఎదురైందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి, తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. అలాగే జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబార్లు, సపాయి కార్మికులు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి నేత బండ శంకర్, ఎంపిటిసి భూమారెడ్డి, జైనా ఎంపిటిసి కుంట సుధాకర్, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

### వ్యవసాయమంత్రిని కోరిన తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఈదురు గాలులతో పాటు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు శేర్ నర్సా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ ఈదురుగాలుల, అకాల వర్షాల కారణంగా మామిడి, నువ్వు, రవి, మొక్కజొన్న, ఎర్రజొన్న, కూరగాయాల పంటల పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్రసర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. నష్టపోయిన రైతలకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఐ, ఎఎస్ఐ పరీక్షల కీ నేడు విడుదల

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు శాఖలో జరుగుతున్న కొలు వుల భర్తీలలో భాగంగా ఇటీవల నిర్వహించిన ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టుల తుది రాత పరీక్షల కు సంబంధించిన ప్రాథమిక కీ గురువారం విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పోలీసు నియామక మండలి పూర్తి చేసింది. ప్రాథమికకీ పై అభ్యంతరాలు వుంటే ఈ నెల 14వ తేదీ సాయం త్రం ఐదు గంటలలోపు తెలపాల్సి వుంటుంది. ఈ ప్రక్రియ ముగిసిన తరు వాత తుది ఫలితాలను విడుదలచేస్తారు. ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులు 587 వుండగా తుది రాతపరీక్షలకు సుమారు 60వేల మంది వరకు హాజరయ్యారు.

## ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేయాలి

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల నుంచి పండిన ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేయాలంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈమేరకు ట్వీట్ చేశారు. తడిసిన వడ్లు కొనకుండా రైతన్నలను దగా చేస్తున్న సిఎం కెసిఆర్ సర్కారుపై మరొక్కసారి గళాన్ని వినిపించిన పార్టీ శ్రేణులందరికి పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు. మిల్లర్లు, వ్యాపారుల మోసాలతో నష్టపోతున్న రైతన్నలను ఆదుకోకుండా మొద్దు నిద్రపోతున్న కెసిఆర్‌ను నిద్రలేపి, ప్రతి గింజ కొనేవరకు పోరాటం చేయాలన్నారు.

## టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలి

### పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్



బుధవారం నర్సాపూర్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు లో మాట్లాడుతున్నటిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పక్కన నర్సాపూర్ ఇంచార్జీ వెంకటరమణారావు తదితరులు

**నర్సాపూర్, మే 10.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని టిడిపి పొలిటీ భ్యూరో సభ్యులు రావుల చంద్ర శేఖర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్‌లు అన్నారు. బుధవారం నర్సా పూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాసాని వీరేశ్ లు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్ హాయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ మొట్టమొదటగా వృద్ధాప్య ఫించన్లు, మహిళలకు ఆస్తిలో సగబాగం, 2 రూపాయిలకు కిలో బియ్యం, మహిళా యూనివర్సిటి, వైద్య ఆరోగ్య యూనివర్సిటి, ఏర్పాటు చేసి ప్రజలకు మంచి పరిపాలన అందించారని అన్నారు. ఢిల్లీలో తెలుగు ప్రజలను మదరాసి అనే వారని ఎన్టీఆర్ వచ్చిన అనంతరం తెలుగు ప్రజల ఖ్యాతిని ఇనుమడింప జేసి తెలుగు ప్రజలకు ఢిల్లీలో మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. అంతేగాక పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలాల ఏర్పాటు, ప్రజల వద్దకు పాలన వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టాడన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో హైద్రాబాద్ నగరం ఐటి రంగంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు.

ఆనాటి అభివృద్ధి పనులే నేడు కనిపి స్తున్నాయని అన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి తెలంగాణాలోని 119అసెంబ్లీ నియోజక వర్గాల్లో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నర్సా పూర్‌లో జరిగిన మినీ మహానాడులో 8 తీర్మానాలను చేశామని అట్టి తీర్మానాలను ఈనెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో అందరి ఆమోదంతో తీర్మానిస్తామని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు చరితరెడ్డి టిడిపి అధికార ప్రతినిధి జోత్స్న, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏకె గంగాధర్‌రావు, మెదక్ పార్లమెంటరీ అధ్యక్షులు ఇల్లందుల రమేశ్, నియోజకవర్గ కన్వీనర్ హన్మంతు వెంకట రమణారావు, మెదక్ పార్ల మెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్చారం ఏ. మల్లేశంగౌడ్, కాసాని సాయన్న, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బంధుకు నేటితో ఐదేళ్లు

### ఇప్పటి వరకూ రూ.65 వేల కోట్లు జమ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన పథకం రైతుబంధు' తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి నేటికి 5 సంవత్సరాలు పూర్తయింది. ఈ పథకం ప్రవేశపెట్టి బుధవారంతో ఐదేళ్లు పూర్తి కావడం విశేషం. తెలంగాణ సాధన కోసం కొట్లాడినప్పుడు తెలంగాణ నీటివసతులు, వ్యవసాయరంగం గురించిన బాధలు తెలిసిన నాటి తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర సాధకులు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి రైతుల ఆత్మహత్యలులేని రాష్ట్రంగా చేయాలని నీటివసతిని ప్రతి ఎకరానికి ఇవ్వాలని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని కలలు కని వాటిని సాకారం చేశారు. అందుకే 2014లో తెలంగాణ రాగానే మొదటగా చెరువులు బాగు చేసుకొని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించి వారికి పెట్టుబడి సాయం అందిస్తే వ్యవసాయాన్ని పండుగ చేయవచ్చనే ఉద్దేశంతో రైతుబుంధు పథకం ద్వారా పంట పెట్టుబడిని 2018లో మొదలు పెట్టారు. ఎకరానికి సంవత్సరానికి రూ.10వేలు చొప్పున ఇప్పటి వరకు 70 లక్షల మంది రైతులకు 10 విడతలో 65 వేల 500 కోట్ల రూపాయలను అందించారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద జమ చేశారు. రైతులు ఒక్కో సీజనులోను లబ్దిపొందుతున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే మొదలు పెట్టిన ఈ పథకాన్ని ప్రపంచంలోనే అత్యంత ప్రభావితం చేసే పథకాలలో ఇదొక్కటని యుఎన్ఓ కీర్తించడం. భారత వ్యవసాయ రంగానికి పితామహుడైనే స్వామినాథన్ మెచ్చుకోవడం, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త అశోక్ గులాటి లాంటి వాళ్ళ బాగుందని చెప్పడం జరిగింది. అందుకే తెలంగాణ వ్యవసాయ రంగం భారత దేశానికితలమానికంగా తయారయ్యింది. ఆత్మహత్యలులేని రాష్ట్రంగా మారింది. పంటవిస్తీర్ణంలో 2014-15లో131.34 లక్షల నుంచి 2022-23లో 209 లక్షల ఎకరాలకు పెరగడం, వరి సాగుబడిలో 2014-15లో 15వ స్థానం నుంచి నేడు 2వ స్థానానికి చేరింది. పత్తి దేశంలోనే 2వస్థానంలో, మిర్చి ప్రథమ స్థానంలో ఉంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా 7000పైగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. రైతుబంధు పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు పేరు మార్చి కొద్ది మేరకు అమలు చేశారు అంటే అది మనకు గర్వకారణం, ఇంతటి అద్భుతమైన పథకాన్ని రాష్ట్రరైతాంగానికి అందించిన సిఎం కెసిఆర్‌గారికి యావత్ తెలంగాణ రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

## వడదెబ్బకు వృద్ధ రైతు మృతి

**పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త:** వడదెబ్బతో ఓ వృద్ద రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బెస్త భూపతి కాశయ్య (60) మత్స్యకార వృతితో పాటు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటాడ న్నారు. వరి పంట కోతకు రావడంత గత రెండు రోజులుగా వరిని కోసే యంత్రం కొరకు మండు టెండను లెక్కచేయకుండా వ్యవసాయ క్షేత్రం వద్ద పడిగాపులుకాస్తూ ఉండటంతో బుధవారం ఒడ్డుపై నుంచి నడుస్తూ పంట పొలంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని కాశయ్యను కుటుంబ సభ్యులు పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించి లబోదిమో మంటూ రోధించారు. మృతుడికి భార్య గంగవ్వ, కుమారుడు హన్మంతులు ఉన్నారు.



కాశయ్య (ఫైల్ )

## వచ్చే ఎన్నికలలో డిపాజిట్లు రావు

### అధికారం కాంగ్రెస్‌దే: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ తెలంగాణ యువతకు భరోసా ఇచ్చేం దుకు వచ్చారని, దీనిపై బిఆర్‌ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండిప‌డ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కెటిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడుతున్నారని, తెలంగాణలో ఏ పాలన జరుగుతుందో చూసుకోవాలన్నారు. నా జీవితం తెలంగాణాకే అంకితం అని చెప్పిన కెసిఆర్ కుటుంబం నుంచి ఎవరూరారు అని చెప్పి ఇప్పుడు మంత్రులుగా చెలామణి అవుతున్నారన్నారు. తెలంగాణలో మొదటి ముఖ్యమంత్రి దళితుడు అన్న హామిని తుంగలోతొక్కారన్నారు. ఒకశాతం కూడాలేని మీ సామాజికవర్గానికి అంత మంది మంత్రులు ఎలా అయ్యారన్నారు. మీ పాలన లో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. త్యాగాల కటుంబం గురించి మాట్లాడం సరికాదన్నారు. మీ కుటుంబం నుంచి తెలంగాణ కోసం త్యాగాలు చేశారా అంటూ ప్రశ్నించారు. మీరు బలిదానాలపై చేసిన వారి శవాలమీద నుంచి పాలన చేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ తీవ్రవాదాన్ని తరిమికొట్టే నేపథ్యంలో బలయ్యారన్నారు. మరోవైపు ప్రియాంక గాంధీ గురించి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. దేశంలో ధనవంతుల కుటుంబంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా రావన్నారు. ప్రియాంకగాంధీ రాకతో ప్రజలలో కొత్త ఉత్సాహంవచ్చిందన్నారు. మేము ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌తో మంచి స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్నారు.

## ఉత్తమ్‌తో సమావేశమైన ఆస్ట్రేలియా అంబాసిడర్

**హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఆస్ట్రేలియా అంబాసిడర్ బృందం సమావేశం అయింది. బుధవారం గాంధీ భవన్‌లో ఈ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గాంధీభవన్ నిర్మాణం అప్పటిలా శిలా ఫలకాలను పరిశీలించి, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ బేరి ఓ ఫెరల్, కౌన్సిల్ జనరల్ సారా కిర్లే, జాక్ టేలర్‌లతో పాటు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు ఉన్నారు.

## జూనియర్ పంచాయితీ సెక్రటరీలను క్రమబద్ధీకరించండి

### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 13 రోజులు నుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని, వారి డిమాండ్‌లను పరిగణలోకి తీసుకుని క్రమబద్ధీకరణ చేయాలని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాసారు. పంచాయతీ కారన్యదర్శుల సమ్మె కారణంగా గ్రామాల్లో అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు. 2018 నూతన పంచాయతీరాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం మూడేళ్ల ప్రొబేషన్ పిరియడ్‌తో 2019 ఏప్రిల్ 12న 9355 మంది పంచాయతీ కార్యదర్శులుగా నియమించి పలురకాల షరతులతో ఉద్యోగాల్లో తీసుకున్నారన్నారు. ప్రొబేషన్ కాలం ముగిసినప్పటికీ వారిని క్రమబద్ధీకరణ చేయకపోవడం దారుణం అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలన్నారు.

## సలహాదారుల నియామకాలు రాష్ట్రానికి ప్రయోజమేనా?

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం రిటైర్డ్ అయిన వారిని సలహాదారులుగా నియమించుకోవడం ఆనవాయితీగా మారిందని, అయితే ఈ నియామకాలవల్లన రాష్ట్రానికి ప్రయోజనం కలిగిస్తున్నాయా? లేదంటే పాలనలో మెరుగులు దిద్దడానికి ఏమైన ఉపయోగపడుతున్నాయా? అని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రిటైర్డ్ అయిన అధికారులు కేవలంపొలిటికల్ నామినేషన్‌గానే మిగిలిపోయా రన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా దివాళా తీసింది.

# ఆరోగ్యవంతమైనా సమాజం కోసం చల్మెడ వైద్య సంస్థల కృషి

**-ధర్మారంలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**
**-ఉచితంగా మందుల పంపిణీ**
**-చల్మెడ ఆనందరావు విద్య,వైద్య విజ్ఞాన సంస్థల అధినేత లక్ష్మినర్సింహారావు**





కోనరావుపేట,ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైనా సమాజం కోసం కరీంనగర్ చల్మెడ విద్య,వైద్య విజ్ఞాన సంస్థలు కృషి చేస్తున్నాయని ఆ సంస్థ అధినేత చల్మెడ లక్ష్మినర్సింహారావు పేర్కొన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ముందుగా ప్రతి ఇంటికి తమ వైద్య బృందం పర్యటించి, హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తుందన్నారు. తద్వార ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి పై అవగహన రావడంతో ఎలాంటి వైద్య సేవలందించవచ్చనే విషయమై నిర్ధారణ రావచ్చన్నారు. అవసరమైనా చికిత్స, మందుల ద్వారా వారి ఆరోగ్యంను నయం చేయవచ్చాన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉరుకుల పరుగుల ప్రపంచంలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపడం లేదని, గతంలో కంటే ఎక్కువగా రోగాల బారిన పడే పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా శ్రద్ధ చూపాలని, సరియైనా సమయంలో చికిత్స పొందితే ఎలాంటి రోగామైనా నయం చేయవచ్చాన్నారు. ఇప్పటికే మండలంలో పలు గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, వైద్య సేవలందించడం జరిగిందన్నారు. మండలంలోని మిగిలిన గ్రామాలో సైతం వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. తమ వైద్య సంస్థలు ద్వారా మెరుగైనా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్య పరీక్షలను నిర్వహించిన వారికి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్నాల అరుణ, నాయకులు గున్నాల లక్ష్మన్, జీవన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ఎందుకు క్రమబద్ధీకరణ చేయడం లేదు...?

**- పని చేస్తే ఇచ్చే బహుమతి టర్మినేట్ చేస్తారా**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

*సిరిసిల్ల బ్యూరో, మే 09, ప్రభాతవార్త :*



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను నాలుగేండ్లు అయినా ఎందుకు క్రమబద్ధీకరణ చేయడం లేదని ప్రభుత్వం ఇప్పటికైనా బేషజాలు వీడి న్యాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు మద్దతుగా ఆది శ్రీనివాస్ ఆద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు రెండు సంవత్సరాలకే ప్రొబేషనరీ కాలం ఉంటుందని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు అయినా క్రమబద్ధీకరించక పోవడం అన్యాయమన్నారు. పల్లెలకు 30 శాతం జాతీయ అవార్డులు తెచ్చినందుకు క్రమబద్ధీకరణ చేయడం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చెప్పిన ప్రతి పనని విజయవంతం చేసినా పట్టించుకోవడం లేదని గ్రామాలను తీర్చిద్దిడంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల పాత్ర ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తే టర్మినేట్ బహుమతిగా ఇస్తున్నారా అంటూ ఆయన మండిపడ్డారు. జెపిఎస్‌ల సమ్మె అనివార్యం చేసింది ప్రభుత్వమేనని సమ్మె వీడనాలని బెదిరింపులకు పాల్పడడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి బేషాజాలకు పోకుండ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జూనియర్ పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమాకాలు చేపట్టాలని అర్హులైన సీనియర్ పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని వీరి ఆందోళనకు తాము మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగులు సత్యనారాయణ గౌడ్, పట్టణ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్ జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమాన్ రఘునాథ చార్య నక్షత్ర వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



శ్రీమాన్ రఘునాథ చార్య స్వామి నక్షత్ర వేడుకలు మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో త్రి నక్షత్ర ప్రత్యక్ష పూజా కార్యక్రమాలను, పారాయణాలను రిటైర్డు ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమాన్ రఘునాథ చార్యుల వారి సమీప బంధువులు అయిన వనజా దేవీ వెంకట రమణ దంపతులు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చక దంపతులు జగన్నాథచార్యులు వారికి వనజా దేవి దంపతులు వస్త్రాలను బహుకరించారు. రఘునాథ స్వామి వారి నిర్లక్ష్ వేడుకలకు హాజరైన వారందరికీ పులిహోర, దద్దోజనం, సిరా తదితర ప్రసాదాలను అందజేశారు. పలువురు మాట్లాడుతూ ప్రసు_త వైష్ణవ పీఠాధిపతి చిన్న జీయర్ స్వామివారితోపాటు అనేక మంది వైష్ణవ జీయర్లకు మఠాధిపతులకు శ్రీమాన్ రఘునాథాచార్యుల స్వామి ఆచార్యులుగా ఉండి వారికి ఉపదేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్య క్రమాలలో టిఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఆలయ చైర్మన్ బొంకూరు శంకర్‌తోపాటు వికాస తరంగిణి ప్రతినిధులు సాదుల భాస్కర్, లతా, సుగుణాకర్, హరిక్రిష్ణ, శ్రీనివాస్, సంతోష్, విశ్వనాథ్, నాంపల్లి పద్మ, సుగుణ, ధన తదితరులున్నారు.

# కార్మికశాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన ఆరోగ్య శిబిరం

మంథని - ప్రభావార్త

మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కార్మికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. స్తానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల కోసం ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. లేబర్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కార్మికశాఖ నుండి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఈ ఉచితవైద్య శిబిరంలో అనేక మంది కార్మికులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి హేమలత, భవననిర్మాణ సంఘం జిల్లా అద్యక్షుడు చిలువేరి స్వామి, జూనియర్ అసిస్టెంట్ నరేశ్, సిఎస్పీ జిల్లా ఇంఛార్జీ తిరుపతితో పాటు పలువురు కారి ్మక సంఘం నాయకులు పాల్గొన్నారు.

**నేడు యధావిధిగా కొనసాగింపు**



కార్మిక శాఖ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని బుధవారం కూడ కొనసాగించ నున్నట్లు సహాయ కార్మిక అధికారి హేమలత తెలిపారు. మంగళవారం కార్మికులకు పూర్తిసా ్థయిలో వైద్యపరీక్షలు చేయలేకపోయారని మిగిలిన వారికి బుధవారం యధావిధిగా శిబిరం కొనసాగుతుందని కార్మికులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.




# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన మోడల్ స్కూల్

కోనరావుపేట,ప్రభాతవార్త




తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కోనరావుపేట మోడల్ స్కూల్ సత్తాచాటింది. ఎంపీసీలో ఆజ్మీరా శ్రీవెన్నల 981-1000, పుట్ట కీర్తన 979-1000 మార్కులు సాధించగా, బైపీసీలో తైదాల ఆస్మీతా 959-1000,ఉల్లెందుల భవాని 958-1000 మార్కులు సాధించారు. సీఈసీలో శ్రీరాముల రాఘవి 904-1000, గజార్ల ఆక్షయా 903-1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. ఈ పరీక్షలకు 83 మంది పరీక్షలు రాయగా, కేవలం 78 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 94 శాతం విద్యార్థులు పాస్ మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సాగర్‌తో పాటు ఆధ్యాపకులు అభినందించారు.

# ఇంటర్ ఫస్టియర్‌లో మల్కపేట విద్యార్థి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన జక్కు ప్రశాంత్ ఇంటర్ ఫస్టియర్ సీఈసీ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. మంగళవారం విడుదలైనా ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో సీఈసీలో 491-500 మార్కులు సాధించిన రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ప్రశాంత్ తండ్రి చిన్నతనంలోనే మృతి చెందగా, గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామం కావడంతో అక్కడి నుంచి మల్కపేట గ్రామంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చి చదువుకుంటున్నాడు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటున్న ప్రశాంత్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడంతో స్థానికులు అభినందించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కోనరావుపేట,ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు.ఎంపీసీలో దువ్వా మనోజ్ఞ 971-1000 మార్కులు, బైపీసీలో లోంకటి రాగిణి 948-1000 మార్కులు, సీఈసీలో షెక్ కర్మీషా 884-1000, హెచ్‌ఈసీలో కాసర్ల రమేష్ 613-1000లు మార్కులు సాధించారు. ఎంపీసీ, బైపీసీలో వంద శాతం విద్యార్థులకు ఉత్తీర్ణత సాధించగా, సీఈసీలో 87 శాతం, హెచ్‌ఈసీలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్‌తో పాటు ఆధ్యాపక బృందం అభినందించారు.

# సెక్యూరీటీ సిబ్బందికి అండగా ఉంటాం

రామగిరి - ప్రభావార్త

సింగరేణి సెక్యూరిటి సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా నిలుస్తామని టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య అన్నారు. మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సెకూ ్యరీటి సిబ్బంది ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సెక్యూరిటి సిబ్బందికి ఏలాంటి సమస్యలు వచ్చినను వారి వెన్నంటి టిబిజికెఎస్ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సెక్యూరిటి సిబ్బంది ప్రధాన డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెలుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు ఈసంపల్లి రమేశ్, డిపార్టుమెంట్ సెక్రటరి భైరం సదానందం, నాయకులు బోట్ల శివశంకర్, డి. తిరుపతి, పులిపాక రాజన్న, కాసర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఎస్‌విజెసి విద్యార్థులు విజయదుందుభి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎస్‌విజెసి విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాలలో ఎంబడి శ్వేత బైపీసీ 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలవడం ఎస్‌విజెసి కళాశాలకే తలమానికం. ఎంపీసీలో వంగల రిషిక 989 మార్కులు, నాగుల లయ 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మరొక్కసారి నిలిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో జూల హరిన్విత 465, గద్దం సాయిభువ 465, గుజార్ మనిదీక్షిత 465, కుమ్మరి సంస్కృతి 465, జె.సంతోష్‌లు ఐదుగురు 465 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. కొయ్యడ అభిజ్ఞ 464, బి.ఈక్షిత్ 464, బి.రాహుల్ 464, జి.గణేష్ 464 నాలుగురు 464 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. బైపిసి విభాగంలో టి.అక్షిత్ 432, గుండా అక్షయ 430 మార్కులతో విజయపతాకం ఎగురవేశారు. ఎంఈసీలో మద్దూరి అక్షయ 477 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పుష్పగుచ్ఛలతో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విజయం అసాధారణమని, దీనికై విద్యార్థులు కఠోరంగా శ్రమించారని, అధ్యాపకుల కృషి అభినందనీయమని చెప్పారు. ఇంటర్‌తోపాటు జెఈఈ, నీట్, ఎంసెట్‌లతో కూడా ఉన్నతమైన శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్వీజేసీ బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ మేడ వెంకటవరప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కాంతల రాంరెడ్డి, డైరెక్టర్స్ సింహాచలం, హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# మర్యాదపూర్వకంగా హైకోర్టు న్యాయమూర్తి కార్తీక్‌ను కలిసిన జిల్లా ఎస్పీ భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాకి విచ్చేసిన తెలంగాణ హైకోర్టు జస్టిస్ పుల్ల కార్తీక్‌ను జిల్లా ఎస్పీ భాస్కర్ జిల్లా కేంద్రంలో గల పోలీస్ గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వెంట జగిత్యాల డిఎస్పీ ప్రకాష్ ఉన్నారు.

# నవ నిర్మాణ సభను జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలో సోమవారం చేపట్టి రామగుండం నవ నిర్మాణ సభను జయప్రదం చేసిన రామగుండం ప్రజలకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృతజ్ఞతలు తెలిపారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కోరినందుకు మంత్రి కెటిఆర్ స్పందించి రామగుండం నవ నిర్మాణ సభ సందర్భంగా రూ.100కోట్ల నిధులను ఈ ప్రాంతానికి కేటాయిస్తామని హామీ ఇచ్చినందుకు మంత్రి కెటిఆర్‌కు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష , ఇంజపురి పులేందర్, బాలరాజ్‌కుమార్, శంకర్ నాయక్, మేకల సదానందం, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పొన్నం లక్ష్మణ్, నూతి తిరుపతి, మేడి సదానందం, వల్లా రవీందర్ రెడ్డి, అడప శ్రీనివాస్, గోపు అయిలయ్య యాదవ్, బెందే నాగభూషణం తదితరులున్నారు.

# హనుమాన్ దీక్షా దారులకు భిక్ష ఏర్పాటు చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్





**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో మంగళవారం కరీంనగర్ జిల్లా సేషన్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కనుకుల సంజీవరెడ్డి దంపతులు గ్రామంలోని హనుమాన్ దీక్షా దారులకు భిక్షను ఏర్పాటు చేశారు. కనుకుల సంజీవరెడ్డి సతీమణి కన్జ్యూమర్ ఫోరం మెంబర్ అయిన కనుకుల శ్రీలత మొదటగా అంజనేయ స్వామికి పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం భిక్షను ప్రారంభించి, స్వయంగా దంపతులు స్వాములందరికి భిక్షను వడ్డించారు. తదుపరి పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ తమ స్వంత గ్రామం మల్లన్నపల్లికి ఆనుకుని ఉన్న రాచపల్లి గ్రామంలోని ప్రజలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, తాను ఈ గ్రామంలోనే హైస్కూల్ విద్యను పూర్తి చేశానని, కావున ఉడతా భక్తిగా భిక్షను ఏర్పాటు చేసి స్వాములందరికి వడ్డించడం తమకు ఎంతో సంతోషాన్ని మానసిక ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. అలాగే అంజనేయ స్వామి ఆశీర్వాదం గ్రామంలోని ప్రజలందరికి ఎల్లవేలలా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మి, మల్లన్నపల్లి సర్పంచ్ పసూనూటి మానస మహేందర్, గ్రామ పంచాయితీ పాలకమండలి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు బూస అశోక్ యాదవ్, హనుమాన్ దీక్షా దారులు పాల్గొన్నారు.

# కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

**- అన్ని గ్రూపుల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు**
**- ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థినిలు అన్ని గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించి మండల ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు సేవే లక్ష్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నామమాత్రపు ఫీజులతో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించారు. కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థినీలు కె. అక్షయ, నందిని ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో 461/470 మార్కులతో మండల ఫస్ట్ ర్యాంక్, ఆఫ్రీన్ ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో 433/440 మార్కులు సాధించి మండల ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఆర్ కోమల ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసీ విభాగంలో 465/500 మార్కులు సాధించి మండల ఫస్ట్ ర్యాంకు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జి. సాయి నిత్యశ్రీ 962/ 1000. ఎం. అంజలి 962 /1000 ఎంపిసి విభాగం లో మార్కులు సాధించి మండల ఫస్ట్ ర్యాంకు సాధించారు. బైపిసి విభాగంలో ఎం. రోహిణి 967/ 1000 మార్కులతో మండల ఫస్ట్ ర్యాంకు సాధించారు. అన్ని గ్రూపుల్లో మండల ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను మంగళవారం కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు, కళాశాల ప్రిన్సిపల్ రవిబాబు, అధ్యాపక బృందం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.





# ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో సింగరేణి డైరెక్టర్లు**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణిలో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పా ఎన్.బలరాం, డైరెక్టర్ ఇఅండ్ఎం సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌విక్.శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డి సూచించారు. మంగళవారం రక్షణపై దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. కార్పొరేట్ స్థాయి జిఎంలు, అన్ని ఏరియాల జిఎంలు, ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహర్ పాల్గొన్నారు. ఏరియాల వారీగా ప్రమాదాలు, అందుకు తగు కారణాలు విశ్లేషించారు. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయని, అలసత్వం, తొందరపాటు తనం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, వాటి వల్ల జరిగే అనర్థాలను వివరించి తగు సూచనలు చేశారు. సమావేశంలో వికెపి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బచ్చ రవీందర్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ఓసిపి మెనేజర్ డి.రమేష్, వికెపి మెనేజర్ రవి కిరణ్ తదితరులున్నారు.



# నేడు జగిత్యాల జిల్లాలో నిజాంబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ పర్యటన

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో ఎంపి ధర్మపురి అరవింద్ బుధవారం పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. మధ్యాహ్నం 1.00 గంటలకు పట్టణ కురుమ సంఘం జగిత్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప ఆలయ ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.00 గంటలకు మెట్‌పల్లి పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో ఎంపి నిధులతో చేపట్టిన షెడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మెట్‌పల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బద్దం గంగారెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటల నుండి ఆర్మూర్‌లోని నివాసంలో అందుబాటులో ఉంటారు.




# అనుమతులు లేని లాడ్జిలో... లిఫ్ట్‌లో ఇరుక్కుపోయిన మహిళలు


**- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రభుత్వ పరంగా.. మున్సిపాలిటీ పరంగా.. ఎలాంటి అనుమతులు లేకుండానే గత ఆరు మాసాలుగా జమ్మికుంట గాంధీచౌక్ సమీపంలోని మెయిన్ రోడ్ పై నిర్వహిస్తున్న ఎపిఆర్ లాడ్జ్‌లో కొద్ది రోజుల క్రితం ముగ్గురు మహిళలు లిఫ్ట్‌లో ఇరుక్కుపోయి అరగంట పాటు ఆగమాగమై కొన ఊపిరితో బయటపడ్డ సంఘటన జమ్మికుంట పట్టణంలో దావానంలా వ్యాపించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలోని 5వ అంతస్తులో అనాధికారికంగా స్థానిక మున్సిపాలిటీ అధికారుల అండదండలతో ఆ వ్యాపారి 15 గదులు కల్గిన బహుళ అంతస్తులో ఎపిఆర్ లాడ్జ నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం జయశంకర్ భూపాలపల్లి కి చెందిన నాలుగు కుటుంబాలు జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న వివాహానికి హాజరైయ్యారు. వారు వసతి కోసం 4ఎసి గదులు అద్దెకు తీసుకున్నారు. సాయంత్రం వేళలో లాడ్జ 5వ అంతస్తుపై నుండి కిందకిఇ రావడానికి ముగ్గురు మహిళలు లిఫ్ట్‌లో బయలుదేరారు. ఆ మరుక్షణమే విద్యుత్ పోవడంతో లిఫ్ట్‌లో మహిళలు 20నిమిషాల పాటు కొట్టుమిట్టాడి కొన ఊపిరితో బయటపడ్డారు. గ్రౌండ్ ఫ్లోర్ నుండి లాడ్జ్ గదులు ఉన్న 5వ అంతస్తు చేరడానికి ఎలాంటి మెట్ల సౌకర్యం లేదు. కేవలం వెనుక బాగం నుండి ఒక లిఫ్ట్ మాత్రమే ఏర్పాటు చేసారు. ఆ లిఫ్టకు ఎమర్జెన్సీ పరంగా జనరేటర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. దీనితో రెండు రోజుల వ్యవధిలో రెండు సార్లు లిఫ్ట్‌లో అటు మహిళలు, పిల్లలు, పురుషులు ఇరుక్కుపోయిన సంఘటన మున్సిపల్ అధికార యంత్రాంగానికి తెల్సిన అటువైపుగా కన్నెతి చూడకపోవడంపై సర్వత్ర విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వపరంగా లాడ్జ నిర్వహనకు చుట్టూ ఫైరింజన్, ఇతరత్ర సేఫ్టి నియమాలు పాటించవల్సి ఉన్నప్పటికి జమ్మికుంట మున్సిపల్ అధికారులకు ముడుపులు ముట్టుడంతో అంత సవ్యంగా సాగిపోతున్నది. లాడ్జ్‌లో బస చేసిన వారు ప్రభాతవార్తతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఎపిఆర్ లాడ్జకి వాణిజ్య పరంగా లాడ్జ అనుమతులు లేవు. 5వ అంతస్తు నిర్మాణానికి సైతం అనుమతులు లేవని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. తక్షణమే లాడ్జపై కరీంనగర్ జిల్లా కలెక్టర్,



జిల్లా ప్లానింగ్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మున్సిపల్ కమీషనర్ వివరణ..:** జమ్మికుంట పట్టణంలో ఎపిఆర్ లాడ్జ్‌లో జరిగిన సంఘటనపై ప్రభాతవార్త మున్సిపల్ కమీషనర్ ను వివరణ కోరగా కమీషనర్ శ్రీనివాస్ తాను కొత్తగా విధుల్లో జాయిన్ అయ్యాయని, ఈ విషయాన్ని పట్టణ మున్సిపల్ ప్లానింగ్ అధికారిని, సంబంధిత అధికారిని తెలుసుకుని, లాడ్జని సందర్శించి అనుమతులు లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని కమీషనర్ శ్రీనివాస్ అన్నారు. మున్సిపాలిటీ లోని పలువురు అధికారులు, ఆ లాడ్జకి ఎలాంటి అనుమతులు బాహటంగా లేవని తేల్చి చెప్పారు.

**లాడ్జ యజమాని వివరణ...:** ప్రభాత వార్త లాడ్జ యజమాని అయిత ప్రభాకర్ ను ప్రశ్నించగా తమ ఎపిఆర్ లాడ్జ్‌లో లిఫ్ట్‌లో జరిగిన సంఘటన వాస్తవమేనని, తమ లాడ్జకి అనుమతులు లేవని, రెండు రోజుల క్రితం ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్నామని ఆయన సమాధానం చెప్పారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు వందకు పైగా అక్రమ కట్టడాలు, మున్సిపల్ అధికారుల అండదండలతో నిర్మాణాలు జరిగాయని తక్షణమే అక్రమ కట్టడాలపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎన్‌క్వాస్ సర్టిఫికెట్

**- మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో పీహెచ్‌సిలలో అధునాతన పరికరాలతో వైద్య సేవలు**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం**



**వేములవాడ, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు నేషనల్ క్వాలిటీ అస్సూరెన్స్ స్టాండర్డ్ స్(ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ వచ్చింది. ఆ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు మంగళవారం సాయంత్రం ధృవపత్రం అందింది. గతంలో జిల్లాలో వేములవాడ, తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నేషనల్ క్వాలిటీ అసూ ్యరెన్స్ స్టాండర్డ్ స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ రాగా ఇటీవలే పిఎస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు, తంగళపల్లి, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా ఎన్‌క్వాస్ గుర్తింపు దక్కింది. జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడానికి నిదర్శనమిది. నేషనల్ హెల్త్ సిస్టమ్ రిసోర్స్ సెంటర్ (ఎన్‌హెచ్‌సిఆర్సీ) నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను చేరుకొంటే ఎన్‌క్వాస్ సర్టిఫికెట్ వస్తుంది. దీనికి మూడేండ్ల వ్యాలిడిటీ ఉంటుంది.

**మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఈ సర్టిఫికెట్...**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నేషనల్ క్వాలిటీ అస్యూరేన్స్ స్టాండర ్డ్స(ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ రావడం పట్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు పీహెచ్‌సి స్థాయి నుంచే నాణ్యమైన వైద్యం అందుతుందని చెప్పడానికి కేంద్రం ఇచ్చిన ఈ గుర్తింపు ఒక నిదర్శనమని అన్నారు. ఇందుకుక కృషిచేసిన వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోని ప్రభుత్వ దవాఖానాల్లో మౌలిక వసతులు పెరిగాయని, విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, ఓపి, ఐపీ, సర్జికల్ ఇలా అన్ని విభాగాల్లో నాణ్యత పెరిగిందన్నారు. ఇటీవలే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులోకి తెచ్చామని కలెక్టర్ తెలిపారు.

# 60 ఏళ్లలో పరిశ్రమలు, ప్రాజెక్ట్‌లు నిర్మించి ప్రగతిని సాధించిన కాంగ్రెస్ పార్టీ

**- కల్లం మీదకు వచ్చి దోపిడీ చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ**

**- రామగుండం ఉద్యోగాల కుంభ కోణం, అక్రమ దందాలపై మాట్లాడని మంత్రి**

**- ఎమ్మెల్యే చందర్ తప్పులను కప్పి పుచ్చడానికి కెటిఆర్ పర్యటన జరిగిందా ?**


**- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి**



**గోదావరిఖని, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ అరవై సంవత్సరాల కాలంలో అనేక పరిశ్రమలు, భారీ ప్రాజెక్ట్‌లు నిర్మించిందని, అనేక పరిశ్రమలను, బ్యాంకులను జాతీయం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని రామగుండం మున్సిపల్ కార్పొరేటర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్నారు. టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మంత్రి కెటిఆర్ సోమవారం గోదావరిఖని స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రపాజెక్టలు శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్ట్‌లు నిర్మించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు టిఆర్ఎస్ గొప్పగా చెప్పుకునే ఎల్లంపల్లి ప్రాజెక్ట నిర్మాణం చేసింది కాంగ్రెస్ పార్టీ కాగా అని నిలదీశారు. రామగుండంలో ఎన్టీపీసీ లాంటి జాతీయ విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని ఏర్పాటు చేసింది, ఎఫ్‌సిఐ, ఆర్ఎఫ్‌సిఎల్ ఎవరు ఏర్పాటు చేశారని, అసలు సింరగేణి బొగ్గు గనులను జాతీయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మహంకాళిస్వామి తెలిపారు. జైపూర్‌లో సింగరేణి ఎస్‌పిపి 800 మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఎవ్వరి హయాంలో నిర్మాణం జరిగిందని ఆయన అన్నారు. కేవలం 20వేల కోట్ల రూపాయల వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ రూపకల్పన చేస్తే కమీషన్ల కోసం డిజైన్ మార్చి ఒక లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి భారీ అవినీతికి పాల్పడింది టిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ అధినేత కాదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇక స్థానిక రామగుండం విషయానికి వస్తే ఇక్కడ జరిగే అవినీతి మరెక్కడా జరగడం లేదని ఆయన నొక్కి చెప్పారు. రామగుండం ఎమ్మెల్యే, తన బంధువులు, సన్నిహితుల ద్వారా ఆర్ఎఫ్‌సిఎల్‌లో వందలాది మంది నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయల కుంభ కోణం జరిగిన విషయం మంత్రిగా మీకు తెలియదా అని కెటిఆర్‌ను ప్రశ్నించారు. ఈ ఉద్యోగాల ఊబిలో కూరుకుపోయిన నిరుద్యోగులు నిరాశ చెంది ముగ్గురు యువకులు ఆత్మహత్యలకు యత్నించారని, ఇందులో ఒకరు ముంజం హరీష్ అనే యువకుడు మృతి చెందాడని, మరొకరు ప్రాణాలతో బయట పడిన నిరాశతో ఉన్నారని అన్నారు. ఇదే గాకుండా ఉద్యోగాల పనేరుతో అనేకం జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని, అలాంటి ఎమ్మెల్యే చందర్ గురించి ప్రస్తావిస్తూ మన ఎమ్మెల్యే చందర్ ఏదైనా చిన్న చిన్న తప్పులు చేస్తూ కడుపులో పెట్టుకోవాలని ప్రజలను కోరడం నిజాలు తెలిసి అన్నారా లేక తెలియక అన్నారో అర్థం కావడం లేదని మహంకాళి స్వామి అన్నారు. ఏది ఏమైనా మంత్రి మాటలపై కాంగ్రెస్ పార్టీ గరంగరంగా ఉంది. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు గాదం విజయ, ముస్తాఫా, నాయకులు గాదం నందు, పెద్దెల్లి ప్రకాష్, గట్ల రమేష్, తిప్పారపు శ్రీనివాస్ తదితరులున్నారు.

# II కెవి రూరల్ ఫీడర్ లైన్‌ను పరిశీలించిన సెస్ డైరెక్టర్, ఏఈ


**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి స్థానిక అంబేద్కర్ కాలనీ ఇండ్ల పై నుంచి ఉన్న ఎల్లారెడ్డిపేట 11 కెవి రూరల్ ఫీడర్ లైన్‌ను మంగళవారం ఉదయం ఎల్లారెడ్డిపేట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సెస్ ఏఈ దివ్యతో కలిసి పరిశీలించారు. 11 కెవి రూరల్ ఫీడర్ లైన్ ద్వారా ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో 8 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కింద వ్యవసాయ పంపుసెట్లు పనిచేస్తున్నాయని ఏఈ దివ్య తెలిపారు. ఇటి్ట లైన్ వల్ల తమకు తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇట్టి లైన్ తెగిపయి పాడి గేదెలు, ఎద్దులపై పడగా పలుమార్లు అవి మరణించి చాలామంది నష్టపోయారని ఇట్టి లైన్ వలన ఇండ్ల నిర్మాణాలు కూడా ఆగిపోయాయని వెంటనే 11 కెవి విద్యుత్ రూరల్ ఫీడర్ లైన్‌ను తొలగించాని అంబేద్కర్ నగర్‌కు చెందిన మ్యాకల శరవింద్, జల్లి చంద్రయ్యలు అంబేద్కర్ కాలనీవాసులు కోరారు. వెంటనే ఇట్టి లైన్ షిఫ్టింగ్ చేయాలని, అంబేద్కర్ నగర్ నుంచి శ్రీరేణుక ఎల్లమ్మ గుడి వరకు పోల్స్ వేసారే కానీ విద్యుత్ లైన్ వేయలేదని లైన్ వేయాలన్నారు. అంబేద్కర్ నగర్‌లో ఎక్కడెక్కడ విద్యుత్ లైన్లు, పోల్స్ అవసరమున్నాయో పరిశీలించారు. షాలీ బాలయ్య ఇంటివద్ద డ్యామేజ్ అయిన పోల్‌ను వెంటనే తొలగించి కొత్త పోల్ వేయాలని సెస్ ఏఈ దివ్యను సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి ఆదేశించారు. అదేవిధంగా 10వ వార్డులో బందారపు బాల్‌రెడ్డి ఇంటి నుంచి మద్దుల చంద్రారెడ్డి ఇంటివరకు నూతనంగా పోల్స్, విద్యుత్ లైన్ వేయాలని మెగి నర్సయ్య ఇంటి వద్ద మిడిల్ పోల్ వేయాలని నేవూరి మహేందర్‌రెడ్డి ఇంటి నుంచి శ్యామంతుల అనిల్ ఇంటి వరకు నూతనంగా విద్యుత్‌లైన్, పోల్స్ వేయాలని పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇంకా విద్యుత్ పోల్స్, లైన్ ఎక్కడెక్కడ అవసరం ఉందో ప్రజల పక్షాన ఎల్లారెడ్డిపేట లోకల్ లీడర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేయాలని సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలగందుల నర్సింలు, పందిర్ల పర్శరాములుగౌడ్, సెస్‌లైన్ ఇన్స్‌పెక్టర్ తిరుపతి, సిబ్బంది దాస్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రోల్ల ఎల్లయ్య,బాయికాడి రాజయ్య, బీపేట రాజు, ఎలగందుల బాబు, ఎలగందుల



దేవయ్య, ఎరుపుల తిరుపతి, రామచంద్రం, తదితరులు ఉన్నారు.

# ఐటీ కంపెనీలో ఉద్యోగావకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సహకారంతో కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి ఐటీ కంపెనీ రావడం గొప్ప విషయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో స్థాపించబడుతున్న వీవీవై ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఐటీ కంపెనీ కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభం కాబోతుందన్నారు. ఈ నెల 16న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నాం 12గంటల వరకు నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలను కంపెనీ నిర్వాహకులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఇంటర్వ్యూస్‌లో ఎలాంటి రాజకీయ పైరవీ ఉండవని, నైపుణ్యం గల యువతకు ఉద్యోగ అవకాశం కలుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండలా ధ్యక్షుడు అన్నం అనీల్, దారిశెట్టి రాజేష్, ఎంపీపీ తోట నారాయణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

- ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి...
- అత్యధిక మార్కులతో నర్మాల సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాంశాల ప్రభంజనం..
- ఎంపీసీ సెకండ్‌లో ఎం.సమత 987 బైపీసీలో ఎన్.రాణి 985 అత్యధిక మార్కులు






గంభీరావుపేట, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో గంభీరావుపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాల్లో బాలికలే అగ్ర భాగాన నిలిచారు. ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ ద్వితీయలలో అత్యధిక మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 71 శాతం రెండవ సంవత్సరంలో 94 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో శ్రావణి 955 మార్కులు సాధించారు. దమ్మన్నపేట ఆదర్శ మోడల్ పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో 90 శాతం రెండవ సంవత్సరంలో 96 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మోడల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని లహరిక ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో 974 మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 92 శాతం ద్వితీయ సంవత్సరంలో 95.45 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

**నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రభంజనం...**

మండలంలోని నర్మాల ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో సమత 987 మార్కులు బైపీసీలో రాణి 985 మార్కులు సాధించి పాఠశాలలోనే అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో హారిక 977, శరణ్య 973, ప్రవళిక 972, భవాని 971 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయలో కె.రమ్య 974, ఎం.రాజశ్రీ 969, బి.సునీత 968, సమీక్ష 965 అత్యధిక మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్లు వెంకటేష్, రమేష్, వసంత నిర్మలలు అభినందించారు.

# శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం



చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో కార్పోరేట్‌కు దీటుగా ఫలితాలను సాధించారు. ప్రభంజనం సృష్టించారని జూనియర్ కళాశాల కరస్పాండెంట్ అమిరిశెట్టి రత్నాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గుండేటి వెంకటరమణ తెలిపారు. ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కార్పోరేట్‌కు దీటుగా ఫలితాలు సాధించడం అభినందనీయమని కళాశాల యాజమాన్యాన్నిఅభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో జి. శ్రీనిజ 989/1000, సి.హెచ్.ప్రవళిక 981/1000, కె. సహాన 978/1000, ఎస్. నమితశ్రీ 943/1000, ఎస్. చరణ్ 942/1000, బైపిసి విభాగంలో ఎ. ప్రవళిక 977/1000, జి. సుప్రీయ 973/1000, సిఇసి విభాగంలో బి. అపర్ణ 909/1000, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి లో పి. సాయిశరణ్య 454/470, టి. అఖిల 454/470, టి. విష్ణువర్దన్ 453/470, ఎస్ మధుమిత 452/470, కె. అనూష 449/470, ఎస్. శివాణి 447/470, ఎం. అక్షిత 446/470, బి. శ్రీచరణ్ 446/470, ఎన్. అనురాగ్‌పాల్ 446/470, కె. సహస్ర 445/470, ఎస్. వినయ్ 441/470, ఆర్ రమ్యశ్రీ 439/470, డి. సంజయ్ 421/470, డి. హారిక 415/470, ఎల్. సంగీతరాణి 415/470, సిఇసి విభాగంలో ఎం. సాయికిరణ్ 484/500, వి. స్పందన 457/500, శివాణి 440/500, ఎ. అక్షయ 424/500 మార్కులు సాధించి శ్రీచైతన్య జూనియర్ కళాశాల కీర్తి కిరీటాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధ్యపకులు ఆంజనేయులు, జగన్, రాజేశం, రమేష్, గంగాధర్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**- ఎంపిపి చిలుక రవీందర్**



చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని ఎంపిపిచిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ప్రత్యేక క్యాంపును ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్య కేంద్రంలో అమలౌతున్న సేవలు వారికి అందించే మందుల వివరాలనుఅడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. రమాదేవి, జిల్లా డిపిఎం రాధిక, మండల పరిషత్ పర్యవేక్షకులు శ్రావణ్‌కుమార్, ఐకెపి ఎపిఎం నర్మద, సహాయకులు హరిప్రసాద్, టైపిస్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



చొప్పదండి ప్రభాతవార్త: హనుమాన్ మాలదారణ స్వాముల ఆధ్వర్యంలో పట్టణంలో నగర సంకీర్తనను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నగర సంకీర్తన పాత హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని పురవీదుల గుండా శ్రీ భక్తాంజనేయ దేవాలయం వరకు కొనసాగింది. పురవీదుల్లో పలువురు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆంజనేయ స్వామికి నారికేలాన్ని సమర్పించుకున్నారు. డిజే పాటలతో స్వాముల నృత్యాలతో జై శ్రీరాం అంటూ హోరెత్తిన నినాదాలతో పట్టణ పురవీదులన్ని మారుమ్రోగాయి. స్వాములకు దాహం తీర్చేందుకు చిట్టి గ్రూపు సభ్యులు మజ్జిగ త్రాగునీరు అందించారు. అనంతరం భక్తాంజనేయ దేవాలయం వద్ద మంద విజయ ఆంజయ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి, సీపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన దాతలకు కరుణ కటాక్షాలు ఉండాలని కోరారు.

# ఇంటర్‌లో విద్యార్థుల ప్రతిభ

**చొప్పదండి ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రతిభ కనబర్చరాని కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌బాబుతెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపిసి విభాగంలో కె. చరిష్మ 453/470, ఎస్. వణ్య 451/470, ఒ. సువిషల్ 433/470, రిషిక 430/470 మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొందాలని సూచించారు.

# ఇంటర్ ఫలితాల్లో బద్దెనపల్లి సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రభంజనం

తంగళపల్లి, ప్రభాతవార్త : ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో తంగళపల్లి మండలం బద్దెనపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 99 శాతం, ప్రథమ సంవత్సరంలో 97.4 శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో డి.మైత్రి 989, పి.సుస్మిత 986, విద్య 983, శ్రీచందన 979, ఈ.అనూష 976, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో డి.సుమన 977, కె.అభినయశ్రీ 976,బి.శాంభవి 972, జె.అనూష 972, ఎం.హారిక 968, బైపీసీ ప్రథమ సంవత్సరంలో కె.మాధురి 434, ఎం.నందిని 422, కె.అక్షిత 421,ఆర్.రచన 410, జి.అపరంజిత, ఎంపీసీ ప్రథమ సంవత్సరం బి.యమున 464, కె.శృతి 462, జి.సంధ్య 462, ఆర్.స్పందన 458, ఎ.నికిత 448, వి.అనిత 448 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ దర్శనాల పద్మ, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది అభినందించారు.

# హనుమాన్ భక్తుల శోభయాత్ర



రామడుగు ప్రభాతవార్త: మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామంలో హనుమాన్ భక్తులు మంగళవారం స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గ్రామంలో పలు వీదుల వెంబడి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, కాటం రాంరెడ్డి, ఆడెపు రవీందర్, రమేష్, శ్రీనివాస్, చందు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



రామడుగు ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల గ్రామంలో సుడా నిధులతో చెపట్టిన 50 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ పల్లెల అభివృద్దే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని పల్లెల అభివృద్ది కోసం ప్రభుత్వం నిదులు ఖర్చు చేస్తుందని గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంతో మంచినీటిని అందిస్తున్నామని అందని గ్రామాలకు త్వరలో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మెన్ జివి రామకృష్ణారావు, సర్పంచ్ వీర్ల సరోజన ప్రభాకర్‌రావు, సింగిల్‌విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు శుక్రుద్దిన్, జూపాక కరుణాకర్, వీర్ల సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి కి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**-చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



గంగాధర ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చెపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన దాసరి శేఖర్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దాసరి శేఖర్‌ను ఎస్‌సి సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలోమండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తండ్రి చారణ అయితే... కొడుకు భారణ

- తండ్రిని మించిన తనయుడు కెటిఆర్
- కెసిఆర్, కెటిఆర్‌లపై తీవ్ర విమర్శలు చేసిన బిజెపి నేత
- ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితుల, ఎమ్మెల్యే అక్రమ దందాలపై మాటెత్తని మంత్రి కెటిఆర్
- రాష్ట్ర ప్రభుత్వం టాక్స్‌లు మినహాయిస్తే రూ.700లకే గ్యాస్ సిలిండర్ లభిస్తుంది
- కాళేశ్వరం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుంచి రామగుండం చుక్కా నీరు ఇవ్వడం లేదు
- సింగరేణి కార్మికులు సిఎం కెసిఆర్ నిజస్వరూపం తెలుసుకున్నారు
- బిఆర్‌ఎస్ మాటలు నమ్మరు
- విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ అధినేతపై ధ్వజమెత్తిన సోమారపు సత్యనారాయణ




గోదావరిఖని, ప్రభాతవార్త.

తండ్రిని మించిన తనయుడు కావాలని సహజంగా అందరూ కోరుకుంటారు. తండ్రి చేసిన అభివృద్ధి కంటే యువనాయకునిగా మరింత ప్రగతి సాధిస్తారని ఎదురు చూస్తారు. కానీ కెసిఆర్ పుత్రుడు కెటిఆర్ తండ్రి కంటే అబద్ధాలు చెప్పడంలో కొడుకు మించిపోయాడని, వెనుకటికి తండ్రి చారణ అయితే... కొడుకు భారణ అన్న సామేతలా కెసిఆర్, కెటిఆర్‌ల తీరు కొనసాగుతుందని రామగుండం మాజీ ఎమె ్మల్యే, బిజెపి నాయకుడు సోమారపు సత్యనారాయణ ఎద్దేవ చేశారు. మంగళవారం నాడు గోదావరిఖని శివాజీనగర్‌లో గల బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అనేక సమస్యలను ప్రస్తావిస్తూ టిఆర్‌ఎస్-బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ వైఫల్యాలను ఎత్తి చూపారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు ఎదురు చూసిన, ఆశించిన ఎలాంటి ప్రగతిని కూడా సాధించలేకపోయారని, ఆయన నిజస్వరూపాన్ని ఎట్టకేళకు కార్మిక వర్గం తెలుసుకుందని సోమారపు అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటైన ఆర్‌ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరిట భారీ కుంభ కోణం సాగించిన ఎమ్మెల్యే అవినీతి, అక్రమ దందాలపై మాట్లాడుతాడు అనుకున్న మంత్రి కెటిఆర్ వాటి జోలికి కూడా పోకపోవడం ఈ ప్రాంత ప్రజలను విస్మయానికి గురి చేసిందని అన్నారు. పేద ప్రజలను మోసం చేస్తూ ఉద్యోగాల పేరుతో లక్షలాది రూపాయలు నిరుద్యోగ యువకుల నుంచి వసూలు చేసి, కోట్లాది రూపాయలు దండుకుంటున్న ఎమ్మెల్యే, ఆయన వర్గీయులను దండించాల్సిన బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నాయకుడు మంత్రి కెటిఆర్ చందర్ ఏదైనా చిన్న తప్ు చేస్తే కడుపులో దాచుకోవాలని వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుబట్టారు. వందలాది మంది యువకుల నుంచి ఉద్యోగాల పేరుతో వారి జీవితాలను నాశనం చేసిన ఎమ్మెల్యేను కడుపులో దాచుకోమంటారా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో జరుగుతున్న అనేక ఇసుక, బూడిద, ఉద్యోగాల పేరు మీద జరుగుతున్న దందాలపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడే నాయకులను ప్రోత్సహించడం వల్ల కెటిఆర్ కూడా బురద అంటించుకున్నారని ఆయన అన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రధాని మోడీని విమర్శించిన కెటిఆర్‌కు సోమారపు సత్యనారాయణ ధీటైన సమాధానం చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలంటున్న మాట వాస్తవమేనని, 1200 రూపాయల్లో 520 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వమే టాక్స్‌ల పేరు మీద దోచుకుంటుందని ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్‌పై అదనపు పన్నులు రాష్ట్ర ప్రభుత్వ మినహాయిస్తే ఈ రోజు 700 రూపాయలకే గ్యాస్ సిలిండర్‌ను ప్రజలకు అందించవచ్చని ఆయన తెలిపారు. ఈ పద్ధతిలోనే కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 700 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ప్రజలకు అందిస్తుందని ఆయన తెలిపారు. పేదలపై నిజంగా బిఆర్‌ఎస్‌కు ప్రేమ ఉంటే ఎలాంటి సబ్సిడీలు ఇవ్వకుండా కనీసం అదనపు ట్యాక్స్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయానికి వస్తే అడ్డగోలుగా ప్రాజెక్ట్ డిజైన్‌ను పెంచి లక్షా 20వేల కోట్ల రూపాయలు నిర్మాణ వ్యయం పెంచి కోట్లాది రూపాయలు భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆయన చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల గజ్వేల్, హైదరాబాద్, సిద్ధిపేట ప్రాంతాలకు నీరు పోతుంది కానీ, రామగుండం ప్రజలకు కనీసం తాగు, ఒక ఎకరానికి సాగు నీరు కూడా అందడం లేదని అన్నారు. కార్మికులు ఉద్యమంలో ముందు నిలిచి సకల జనుల సమ్మెను కొనసాగిస్తే ఈ రోజు వారికి కలుషితమైన గోదావరి నీటిని అందించిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు కెసిఆర్ నిజస్వరూపాన్ని తెలుసుకున్నారని, బిఆర్‌ఎస్ పార్టీని నమ్మరని ఆయన చెప్పారు. నిజంగా సింగరేణి సంస్థకు ఆ నాలుగు బ్లాక్‌లు కావాలంటే ఇప్పటికైనా తీసుకునే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ వాస్తవాన్ని గ్రహించాలని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు పిడుగు క్రిష్ణ, పి.మల్లికార్జున్, మున్సిపల్ కార్పొరేటర్ దుబాసి లలిత, నాయకులు అమరేందర్ రావు, రాచరకొండ కోటేశ్వర్లు, దుబాసి మల్లేష్, మంచికట్ల బిక్షపతి తదితరులున్నారు.

# మంథని ప్రభుత్వ ఆసుపత్రికి 5పడకల డయాలసిస్ సెంటర్ మంజూరు

### - ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రమైన మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో 5పడకల డయాలసిస్ కేంద్రం మంజూరైనట్లు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మంగళవారం తెలిపారు. మంథని నియోజకవర్గంలో కిడ్ని ఫెయిలూర్ అయిన వారు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ డయాలసిన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వైద ్యఆరోగ్యశాఖ మంత్రికి, విధానపరిషత్తు కమీషనర్‌కు విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో మంథనికి 5పడకల డయాలసిస్ కేంద్రం మంజూరైనందని ఆయన తెలిపారు. మంథనిలో కిడ్ని ఫెయిల్ అయిన భాదితులు రోజురోజుకు పెరిగి పోతున్నారని వీరికోసం మంథనిలో దయా లసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏప్రిల్ 23న విధానపరిషత్తు కమీషనర్‌కు ప్రతిపాదనలు పంపించగా ప్రభుత్వం డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేసింద న్నారు. ఇక్కడ డయాలసిస్ సేవలు లేకపోవటంతో భాది తులు వరంగల్, కరీంనగర్, హైదరా బాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనితో ఆర్థికంగా వారు ఇబ్బందులకు గురవుతున్నారని దీనితో చాలామంది రోగులు సకాలంలో చికిత్స చేయించుకోలేకపోతున్నారని ఆయన పేర్కొ న్నారు. ప్రస్తుతం మంథనిలో డయాలసిస్ కేంద్రాన్ని మంజూరుచేయటంతో కిడ్ని ఫెయిలూర్ భాదితులకు ఇబ్బందులు తప్పాయన్నారు. ఇదిలా ఉండగా మంథని ప్రభుత్వ ఆసుపత్రికి 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయటం పట్ల రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మ ంత్రికి, విదానపరిషత్తు కమీషనర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంథనిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కృషిచేసి ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబుకు నియోజకవర్గంలోని కిడ్నిఫెయిలూర్ భాదితులు కృతజ్ఞతలు తెలిపారు.

# సోడా బండికి గొడుగు వితరణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

వాసవి వనిత క్వీన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని నిరుపేద యువకుడు సోడా బండితో జీవనం సాగిస్తున్నాడు. క్లబ్ ఆధ్వర్యంలో యువకుడికి గొడుగు ఉచితంగా అందజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఐ వినీత చేతుల మీదుగా చలివేంద్రాన్ని ఎస్ఐ వినీత చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎల్లంకి రాజన్న, ఐతు సతీష్, బాదం వాణి, అల్లంకి లింగమూర్తి, అధ్యక్షురాలు యాంసాని రమాదేవి, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వసుధ, కోశాధికారి జైశెట్టి సుమ, క్లబ్ సభ్యులు సుమతి, రమాదేవి, వెంకటలక్ష్మి, సరిత, మనోజ్ఞ, లత, మంజూల, ఓల్లాల ప్రారంభించారు. ఓల్లాల అంజన్న కిరాణ షాప్ ముందు చలివేం



అంజన్న, రాజు, పల్లా కిషన్, రాజేశం, నాగరాజు, నూక రామదాసు తదితరులున్నారు.




# క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

రామగిరి - ప్రభాతవార్త



సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్ పాత్ర చాలాకీలకమని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏపిఏ జిఎం కె వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఎంవిటిసిలో ఏర్పాటు చేసిన ఇండక్షన్ ట్రేనింగ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో వివిధ క్యాడర్లలో విధులు నిర్వహిస్తున్నను ఇటీవల సంస్థనిర్వహించిన జూనియర్‌అసిస్టెంట్ పరీక్షల్లో ఉత్తీరు ్ణలైన 14మందికి ఆర్జీ3 పిఏపి ఏరియాలోవివిధ గనుల్లో వారికి నియామాకాలు చేశారు. నూతనంగా ఎన్నికైన జూనియర్ అసిస్టెంట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ ఎంవిటిసి హరిబాబు, డివైఎం రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

### - అంబేద్కర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పోటీ పరీక్షల కోసం ఉచితం కోచింగ్ నిర్వహించే ఉచిత ఫౌండేషన్ కోర్సులో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల నిరుద్యోగ యువతకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా స్టేట్ సర్వీస్ పరీక్షలు గ్రూప్ 1, 2, 3, 4తోపాటు కేంద్ర సర్వీస్ పరీక్షలైన ఆర్‌ఆర్‌బి, స్టాఫ్ సెలెక్షన్ కమీషన్, బ్యాంక్ పరీక్షలకు ఉపయోగపడే ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌లో 100 మందికి కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రామగుండం ప్రాంతానికి చెందిన ధనుంజయ్ అనునతడు ఏకంగా ఎనిమిది ఉద్యోగాలకు ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే వారు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అయి ఉండాలని, గతంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నాన్ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించిన 2 లేదా 3 నెలల గ్రూప్స్ కోచింగ్, పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రిలిమినరీ, మెయిన్స్ ఫ్రీ కోచింగ్ తీసుకున్న వారందరూ అర్హులేనని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెంది 3లక్షల కుటుంబ వార్షిక ఆదాయం కలిగిన వారు నిబంధనల ప్రకారం వయస్సు, విద్య అర్హతలు కలిగి ఉండాలని వివరించారు. గతంలో కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 5 నెలల రెసిడెన్షియల్ కోచింగ్ తీసుకున్న వారు లేక, గతంలో హైదరాబాద్‌లో సివిల్ సర్వీస్ కోచింగ్ తీసుకున్న వారు, ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారు, ప్రస్తుతం ఏదైనా కోర్సు చదువుతున్న వారు అర్హులు కారని తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్లై చేసేందుకు డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. టిఎస్‌ఎస్‌టియుడివైసిఐఆర్‌సిఎల్‌ఇ.ఇన్ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని , ఈ నెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885218085 నెంబర్‌కు సంప్రనదించాలని కోరారు. సమావేశంలో స్టడీ సర్కిల్ మెనేజర్ చైనత్య, శిక్షన అభ్యర్థులు చంద్రశేఖర్, విజయ్, మహేందర్, విక్రం, వంశీ తదితరులున్నారు.

# హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి

**చందుర్తి, ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేదీన కరీంనగర్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం చందుర్తి మండల కేంద్రంలోఆయన మాట్లాడుతూ ప్రతి హిందువు యాత్రలో పాల్గొని మన ఐక్యతను, మన సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. ఈ దేశంలో సూడో సెక్యూలర్ల ముసుగులో హిందువులపైన అనేక రకాలుగా జరుగుతున్న దాడులను ప్రజలు గమనించాలని, ప్రతి హిందువు ఐక్యతతో ధర్మ రక్షణకు కంకణం కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున , జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి సిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, హన్మయ్యచారి,




లక్కర్సు శశికుమార్, మటకం మల్లేశం, గడికొప్పుల జీవన్, వంకాయల కార్తీక్, పెరుక రంజిత్, మెంగని మహేందర్, రవి నాయక్, మెడిశెట్టి శ్రీహరి, గడ్డం శ్రీకాంత్, పిట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం..

**- అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగ**



**చందుర్తి, ప్రభాతవార్త :** మంగళవారం సాయంత్రం రుద్రంగి మండలంలో కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని తూకం వేసేందుకు వ్యవసాయ మార్కెట్లో ఆరబోయగా మంగళవారం అకాల వర్షం కురవడంతో ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు ఆవేదనలో మునిగారు. గత 15 రోజుల నుండి అకాల వర్షం వెంటాడడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ప్రతిరోజు వర్షం కురవడంతో ధాన్యం తడిసి ముద్దవడంతో రైతులు ఆవేదనకు అంతులేకుండా పోయింది. చందుర్తి మండలంలో కూడా పలు గ్రామాల్లో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయింది. అకాల వర్షాలు వరి కోతలకు అడ్డంకిగా మారాయి. ఏదేమైనా ఈ సంవత్సరం అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచాయి. వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## అంజన్నకు పాలాభిషేకం నిర్వహించిన హనుమాన్ సేవా సమితి సభ్యులు



**వేములవాడ, ప్రభాతవార్త :** ఆంజనేయస్వామి కృప ప్రజలందరిపై ఉండాలని వేములవాడ హనుమాన్ దీక్ష సేవా సమితి స్వాములు అన్నారు. హనుమాన్ దీక్ష సేవా సమితి స్వాములు అన్నారు. హనుమాన్ దీక్షా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో నగరేశ్వరస్వామి ఆలయంలో గల ఆంజనేయస్వామికి పాలాభిషేకం నిర్వహించారు. ఆంజనేయస్వామివారి చిత్రపటంతో వేములవాడ పట్టణంలోని పురవీధుల గుండా హనుమాన్ దీక్ష స్వాములంతా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా శ్రీరామ నామ సంకీర్తనలు హనుమాన్ భజన చేస్తూ సాగిన ఊరేగింపు పట్టణ ప్రజలను భక్తి పారవశ్యంలో ముంచేసింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి సభ్యులు ససుగుల సత్యం, మొట్టల మహేష్, బోనాల శివ, కుమ్మరి చిన్న, పోతారం సాయి, వాసాల రాజు, గంగిశెట్టి మహేష్, గోపి, రాపల్లి శ్రీధర్, ఎడ్ల శ్రీను, కూరగాయల శ్రీను, సత్యనారాయణ, ప్రేమ్ హరీష్‌రాజులతో పాటు పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో రాచర్ల జూనియర్ కళాశాల ప్రభంజనం



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపిసి-2 విభాగంలో 1000 మార్కులకు గాను యం. ప్రహర్ష 984, ఇ.అక్షిత, 982, జె.త్రిష 981 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో 1000 మార్కులకు గాను సానియా అఫ్రోజ్ 950, జి. అర్చన 940, ఎల్.లక్ష్మి, లిఖిత 936, జి.తేజశ్రీ 936 మార్కులు సాధించారు. అలాగే సిఈసీ విభాగంలో జి.మౌనిక 967, యం.శివాంజలి 966 మార్కులు సాధించారు. అదే విధంగా ఎంపీసీ-1లో 470 మార్కులకు గాను బి.రాము 450, యం. వినయ్ 443, ఇ.కీర్తన 441, బైపీసీ-1లో 440 మార్కులకు గాను జె.సుప్రియ 426, ఎండీ హష్న 403, టి.అను 399, జె.పూజిత 398 మార్కులు, సిఈసీ-1లో 500 మార్కులకు గాను బి.సుప్రియ 443, కె.స్పందన 434, పి.స్రవంతి 429 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ పటిష్టమైన ప్రణాళికతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన వల్లనే ఇంతటి ఘన విజయాన్ని సాధించామని తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలతో జయకేతనం ఎగుర వేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి.శైలజతో పాటు డైరెక్టర్ ఎ.రాజయ్య, అధ్యాపక బృందం అభినందించారు.



## రాజన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 49 లక్షలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా 1 కోటి 49 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 23 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు మంగలవారం నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 1 కోటి 49 లక్షల 41 వేల 852 రూపాయల నగదు, బంగారం 164 గ్రాముల 200 మిల్లీ గ్రాములు, వెండి 13 కిలోల 100 గ్రాముల వెండి ఆదాయంగా సమకూరింది.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**- సర్పంచ్ శివజ్యోతి**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సర్పంచ్ శివజ్యోతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు మేలు జరుగుతుందని, పేద ప్రజలకు సీఎం సహాయనిధి వరమని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, రాగిపెల్లి కిష్టారెడ్డి, ఫయాజ్, గడ్డపురం రాము, గణప మహేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప పండుగ వేడుకలకు హాజరైన యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాలరాజు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలని తుక్కారావుపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీరప్ప కామరాతిల జాతర కళ్యాణ మహోత్సవానికి యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా బీరప్ప దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట యాదవ సంఘం యూత్ అధ్యక్షుడు బోనాల రమేష్, గ్రామస్తులు, సంఘం సభ్యులు తదితరులు



# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలి

- నూతన టెక్నాలజీని అధికారులు, సిబ్బంది అందిపుచ్చుకోవాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల పనితీరు సంతృప్తికరం
- ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మల్టీజోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి



సిరిసిల్ల బ్యూరో, మే 09, ప్రభాతవార్త :

శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరు బాద్యతగా పని చేయాలని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మల్టీజోన్ వన్ (ఐజిపి) చంద్రశేఖర్ రెడ్డి పోలీసులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, రాజన్న జోన్ డిఐజి రమేష్ నాయుడు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. డివిజన్, సర్కిల్, పోలీస్ స్టేషన్‌ల వారిగా వివరాలు అడిగి పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని అధికారులు, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికారులు, సిబ్బంది ఉపయోగించుకోవల న్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మనం కూడ మరి సైంటిపిక్ టెక్నాలజీ ద్వారా కేసులలో మందుకు వెళ్తూ కేసులు చేదించలన్నారు. పోలీస్ అదికారులు చట్ట పరిధిలో విధులు నిర్వరిస్తూ ప్రజలకు సేవ చేయలన్నారు. కేసులలో నేరస్థుల కు శిక్షలు పడేటట్లు క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని నేరస్థులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని మహిళ రక్షణలో షీటీం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మహిళలపై ఆకతాయి చర్యలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని, మహిళల సంరక్షణకై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టలన్నారు. మహిళల భద్రతకు సంబందించిన విషయంలో పోలీస్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వారికి భరోసా కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటుపై పోకస్ చేయాలని సిసి కెమెరాల ఆదారంగా నేరాలను నియంత్రించవచ్చని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రోయాక్టివ్, విజబుల్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై దృష్టి సారించాలని అదికారులను ఆదేశించారు. గంజాయి, ఇసుక, ఐడి లిక్కర్, డ్రగ్స్, ఆర్గనైజ్ గ్యాంబ్లింగ్, పేకాట తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై నిఘా ఉంచి జిల్లాలో సమూలంగా నివారించాలని తెలిపారు. విఐపి, వివిఐపిలు వచ్చిపోయే సమయాలలో అప్రమత్తంగా ఉండి విదులు నిర్వహించాలని, విది నిర్వహణలో ఎలాంటి ఆలసత్వం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, రవి కుమార్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, మోగిలి, వెంకటేశ్, కిరణ్, కరుణాకర్, క్రిష్ణకుమార్, ఆర్ఐలు రంజిత్‌కాంత్, యాదగిరి, ఎస్ఐలు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్లు లేని కాడ రోడ్లు.. ఇండ్లున్న కాడ రాళ్లు

-కమీషన్ల కక్కుర్తితో నాణ్యతలేని పనులు...
- నిరసన వ్యక్తం చేసిన కాలనీవాసులు



సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :

ప్రజలు నివసిస్తున్న చోట సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించాల్సి ఉండగా ఖాళీ ప్లాట్లలో సీసీ రోడ్లు పోస్తూ కమీషన్లకు కక్కుర్తి పడుతున్న ఓ ప్రజాప్రతినిధి. వివరాల్లోకి వెళితే చంద్రంపేట 12వ వార్డులో పోచమ్మ వీధిలో గత 20 నెలల క్రితం సీసీ రోడ్డు కోసమని ముందుగా కంకర పోసి వదిలిపెట్టారు. దీంతో కాలనీవాసులు ఆ కంకర రోడ్డు గుండా పోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే వార్డుకు సంబంధించి జ్యోతినగర్‌లో ఎలాంటి నివాస గృహాలు లేనిచోట ఖాళీ ప్లాట్లు ఉన్న దగ్గర సీసీ రోడ్డు పోశారు. ఈ రోడ్డుపోసి ఎనిమిది నెలలు కూడా కాకుండానే రోడ్డుమొత్తం పగుళ్లు వచ్చింది. ఇక్కడే ఉన్న ఓ ప్లాటు యజమానితో కౌన్సిలర్ కుమ్మక్కై రోడ్డు పోయించాడని ఆరోపణలు ఉన్నాయి. పోసిన సీసీ రోడ్డు కూడా మరొకరి ప్లాట్లలో పోసి ప్లాట్ యజమానుల ఇద్దరి మధ్య వివాదాలకు తావిచ్చాడు. తమ కాలనీకి సీసీ రోడ్డు పోయాలని గత 20 నెలలుగా కౌన్సిలర్ చుట్టూ తిరుగుతున్నా ఫోన్ ఎత్తడం లేదని, స్థానికంగా ఉండడం లేదని పోచమ్మవాడ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ ఏఈ వరుణ్‌ను వివరణ అడుగగా సీసీ రోడ్డు పోసినప్పుడు తాను లేనని, గతంలో ఉన్న ఏఈని అడగాలని సలహా ఇచ్చారు. మున్సిపల్ అధికారులు కూడా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పారిశుధ్య కార్మికులు చెత్తబండ్లు రాక చెత్తనంతా రోడ్డుపక్కన పోసి తగులబెడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ సమస్యను తీర్చాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కోడం నాగభూషణం, కోడం రాజు, కోడం సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల ప్రభంజనం






చందుర్తి, ప్రభాతవార్త :

మంగళవారం విడుదలైన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. చందుర్తి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో దేశవేని ప్రవీణ్ 964 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మల్యాల లావణ్య 957 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో గడికొప్పుల మానస 929 మార్కులతో ప్రథమ స్థానం, రిషిత 884 ద్వితీయ స్థానం, సీఈసీలో రొండి అరుణ 911 ప్రథమ స్థానం, గడ్డం లత 784 ద్వితీయ స్థానం సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో సౌమ్య 438 ప్రథమ స్థానం, ఆసిఫ్ 436 ద్వితీయ స్థానం సాధించారు. బైపీసీలో తిరుమలేష్, సీఈసీలో రేఖ ప్రథమస్థానం సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మల్లేష్ అభినందించారు. అలాగే రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 61.66 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 82.02 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బోదాసు శైలజ 942 మార్కులత ప్రథమ స్థానం, బైపీసీల ఎర్రం వాసుశ్రీ 930 మార్కులు సాధించారు. సీఈసీలో కట్కూరి అవినాష్ 858 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో సాయి ప్రసన్న, నిఖిత వైశాలి మంచి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంగయ్య విద్యార్థులను అభినందించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రజాప్రతినిధులు



చందుర్తి, ప్రభాతవార్త :

రుద్రంగి మండలం మానాల పరిధిలోని బడి తండాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య సర్పంచ్ మోహన్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్య సిబ్బంది గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల గురించి అవుట్ పేషెంట్స్, ఇన్ పేషెంట్ ్స ల రిజిస్టర్‌లో సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించేలా మంత్రి ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, విడిసి ఛైర్మన్ గోపాడి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాందాస్, ఎంఎల్‌హెచ్‌పి పావని, దివ్యవాణి, ఏఎన్ఎం కృష్ణవేణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## చెన్నమనేని రాజేశ్వర్‌రావుకు ఘన నివాళులు



వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని మల్లారం నంది కమాన్ చౌరస్తా వద్ద దివంగత తెలంగాణ రైతాంగ పోరాట నేత చెన్నమనేని రాజేశ్వర్‌రావు వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ రూరల్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఏష వాణి తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చర్మన్ గడ్డం హన్మాండ్లు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వెలమ బాల్‌రెడ్డి, సర్పంచులు సుమన్, తిరుపతి, వేణు, ఎంపీటీసీ తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ దేవరాజం, బిఆర్ఎస్ మండల నాయకులు పిట్టల వెంకటేశం, అంజనీకుమార్, రవీందర్‌రెడ్డి, విష్ణు, బిఆర్‌స్ యూత్ నాయకులు ప్రవీణ్, ఎడపెల్లి మహేష్, స్వామి, అరుణ్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూ



వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఈఆర్ఎస్ డిసేబుల్ వెల్ఫేర్ కార్పోరేషన్ రుణాల కొరకై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో 15 మంది ఆన్‌లైన్‌లో అప్లయ్ చేయగా 11 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సిడిపివో వేములవాడ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఖాతాదారుని బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయాలి

## . జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :





బ్యాంకులలోని ప్రతీ ఖాతాదారునికి బ్యాంకు ఖాథాకు ఆధార్, మొబైల్ నెంబర్ అనుసంధానం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితోక లిసి జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పరిశ్రమల శాఖలు, బ్యాంకర్లతో సమీక్ష స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులలోని ప్రతీ ఖాతాదారుని ఖాతాకు ఆధార్, మొబైల్ నంబర్ అనుసంధానం చేయాలని, ఆ దిశగా ఖాతాదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గత వార్షిక సంవత్సరం రుణ నిర్దేశిత లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంకర్లు కృషిచేయాలని, వ్యవసాయ స్వయం సహాయ సంఘాలు, కార్పొరేషన్ రుణ లక్ష్యాల సాదన దిశగా దృష్టిసారించాలని తెలిపారు. బ్యాంకర్లు ఏపిఎంల సమన్వయంతో క్షేత్రస్థాయిలో రుణ లక్ష్యాల సాధన దిశగా పనిచేయాలని తెలిపారు. స్వయం సహాయ సంఘాల గ్రూపులకు మంజూరు చేసిన యూనిట్లు, పాల ఉత్పత్తిలో భాగంగా గేదెల కొరకు అందిన దరకాస్తులను పరిశీలించాలని, స్త్రీ నిధిరుణాలు, రైతులకు పంట రుణాలు సకాలంలో మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎస్‌సి,బిసి మైనార్టీశాఖల రుణాలపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ హనుమంతరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను వెంటనే చెల్లించాలి

మంథని - ప్రభాతవార్త

గ్రామపంచాయితీల సర్పంచ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బిల్లుల రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాహసీల్దార్ కారా ్యలయం ఎదుట బిజెపి ఆధ్వర ్యంలో చేపట్టిన నిరనన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకోవటం బాదాకరమన్నారు. పక్క రాష్ట్రాల్లో ఎన్నికల కోసం వందల కోట్లు ఖర్చుచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి కష్టపడుతున్న సర్పంచ్‌లకు ఎందుకు బిల్లులు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దేశాన్ని ఉద్దరిస్తానని వెలుతున్నాడని ఆయన ఎద్దేవ చేశారు. గ్రామాల్లో నిర్మాణం అయిన స్మవానవాటికలు, డంపింగ్ యార్డులు, మరుగుదొడ్లు, రొడ్లు భవనాలు అన్ని కే ంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి గ్రామపంచాయితీలను ఆదుకుంటుంటే ముఖ్యమంత్రి వాటిని దారిమళ్లించి ఇతర అవసరాలకు ఉపయోగించుకుంటున్నాడని ఆయన అన్నారు. తెలంగాణలో చాలాచోట్లలో సర్పంచ్‌లకు బిల్లులు రాక పోవటంతో సర్పంచ్‌లు కూలీపనికి పోతున్నారని సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధి కోసం తమ స్వంత డబ్బులు అప్పులు తెచ్చి ఖర్చుచేశారని ఆయన అన్నారు. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవటం తెచ్చిన అప ్పలకు వడ్డీలు కట్టలేని రాష్ట్రంలో 15మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన తెలిపారు. కేంద్రం నుండి వచ్చే నిదులను ఫ్రీజింగ్ చేసి నిధులను నిలిపివేసిందన్నారు. ప్రభుత్వం నిలిపివేసిన ఖాతాలను వెంటనే తెరువాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, మండల ఇంఛార్జి చిలువేరి సతీష్, తోట





మధూకర్, నాయకలు సబ్బని సంతోష్, పోతరవేణి కాంత్రికుమార్, బూడిద రాజు, రేపాక శంకర్, కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి , చిదురాల మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు సమయంలో ప్రతి ఒక్కరు రైతులకు సహాకరించాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి విలయతాండవం చేసి వర్షాలతో నష్టం వాటిల్లేవిధంగా చేస్తున్న సమయంలో రైతులకు ప్రతి ఒక్కరు సహాకరించాలని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. మంగళవారం మంథని మున్సిపల్ పరిధిలోని మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షానికి ధాన్యం తడిసిపోయిన రైతాంగాన్ని పరామార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు తరలింపు ప్రక్రియలో కీలక భూమిక పోషిస్తున్న హామాలీలు, లారీ కాంట్రాక్టరు, మిల్లర్లు ప్రకృతి వైపరీత్యా సమయంలో వారు రైతులకు సహాకరించే విధంగా అండగా నిలువాలన్నారు. లారీ కాంట్రాక్టర్లు సకాలంలో వరిధాన్యాన్ని సేకరించే విధంగా కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపి త్వరతిగతిన లారీల ద్వార ధాన్యాన్ని మిల్లులకు చేరవేయాలన్నారు. తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం బసా ్తల వివరాలు మిల్లర్లు లారీల సమస్య లేకుండా చూడాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు జిల్లా అడిషనల్



కలెక్టర్, సహాకార అధికారి డిఎస్‌వోల దృష్టికి తీసుకెళ్లగా వారి సకాలంలో స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీచైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సంఘం ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఎంపిటిసి పెండ్లి చైతన ్య ప్రభాకర్‌రెడ్డి, సంఘం సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్‌తో పాటు పలువురు ఉన్నారు.

# మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

మహిళ అదృశ్యం అయిన కేసు ఆసిఫాబాద్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామానికి చెందిన గోధుబాయి (35) అనే మహిళ అదృశ్యం అయింది. ఈనెల 5న ఆసిఫాబాద్‌కు వెళ్తానని చెప్పి ఇంట్లో నుండి ఉదయం బయల్దేరింది. సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు , బంధువుల ఇళ్లలో ఆరాదీశారు. ఆచూకీ దొరకకపోవడంతో తండ్రి కొట్రంగి కొండు స్థానిక ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# సీఎం కప్ పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

యువకులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయం మేరకు ఈనెల 15 నుండి మండల స్థాయిలో నిర్వహించ తలపెట్టిన సీఎం కప్ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహణ కమిటితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు మండల స్థాయి సీఎం కప్ పోటీలు నిర్వమించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా యువతీ యువకులకు అథ్లెటిక్స్, కబడ్డీ కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, పురుషులకు ఫుట్‌బాల్ పోటీలు నిర్వమించడం జరుగుతుందని తెలిపారు. నిర్వహణ కమిటి ఏర్పాట్లు చేయాలని పకడ్బందీగా పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు ఎంపిడిఓ శశికళ, తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎస్ఐ రమేష్, శిక్షకుడు రాకేష్ పాల్గొన్నారు.

# చెక్‌పోస్టుల ఏర్పాటు

సిర్పూర్(టి), ప్రభాతవార్త :



సిర్పూర్(టి) మండలంలో రెండు అంతరాష్ట్ర రహదారులు పోలీసులు, రెవెన్యూ,వ్యవసాయశాఖ అధికారులు, చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని సిర్పూర్ (టి) మాకిడి అంతరాష్ట్ర రహదారుల్లో స్థానిక రైల్వేస్టేషన్ వెళ్లే చౌరస్తా వద్ద వెంకట్రావ్‌పేట్ గ్రామ సమీపంలో పోడ్స అంతరాష్ట్ర రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. మహరాష్ట్ర నుండి ధార్యాన్ని తెలంగాణలో విక్రయించేందుకు తీసుకురావడానికి వ్యవసాయ శాఖ రెవెన్యూశాఖ పోలీసుశాఖతో కలిసి చెక్‌పోస్టలను జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాటు చేయడం జరిగింది.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

బెజ్జూర్, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల మరియు కేజీబీవీ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. కేజీబివి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 98శాతం ద్వీతీయ సంవత్సరం విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణులు అయినట్లు ఎస్ఓ అరుణ తెలిపారు. ఎంపీహెచ్‌డబ్ల్యూ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు ఏ.పావని 471/500, సీఈసి పి.నాగమణి 454/500, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఎంపీహెచ్ డబ్ల్యూ పి.సోని 958/1000, సీఈసి టి.నాగేశ్వరి 899/1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు 73శాతం ద్వీతీయ సంవత్సరం విద్యార్థులు 96శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ రాజయ్య తెలిపారు. జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి భూజాడి శేఖర్ 951/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు.

# అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండల కేంద్రంలో మంగళవారం సర్పంచులు సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. నాలుగున్నర సంవత్సరాలు దాటినా చేసిన పనులకు రికార్డులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మండలంపై చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. అసలు పనులకు సంబంధించిన ప్రొసిడింగ్, ఆర్డన్ అంచనా కాపీలు లేకుండా పనులను చేయాలనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచులకు నాలుగు కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందని చెప్పారు. సమస్యలు పరిష్కారం సమావేశాలు దండగని తెలిపారు. అధికారులు సైతం మండల సభకు రాకపోవడంపై నిరసన చేశారు. అధికారులు పూర్తి స్థాయిలో హాజరయ్యాకే సమవేశం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, ఎంపీడీవో నరేష్, సర్పంచులు లక్ష్మిరాజం, దినకర్, లత, కళ, మల్లేశం, ఎంపీటీసీలు అరుణ్‌కుమార్, పద్మ, హేమ, రేణుక, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, సెస్ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బతుకుదెరువుకై గల్ఫ్ దేశం

## పది సంవత్సరాలు గల్ఫ్ దేశంలోనే
## కన్న పిల్లలను చూడకుండా గల్ఫ్ దేశంలోనే ఉద్యోగం
## ఇంటికి వచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



మోహన్,పద్మిని దంపతులకు కుమార్తె హర్ష,కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు.శివకార్తిక్ జగిత్యాల పట్టణంలోనే ఐదో

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఆర్థిక ఇబ్బందులు కుటుంబ పోషణకై గల్ఫ్ వెళ్లి నాలుగు పైసలు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నాయి.తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్ల తర్వాత బతుకుదెరువు కోసం ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు.పదేళ్ల పాటు అక్కడే ఉన్నాడు.ఈ పదేళ్లలో ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు.కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్లో మాట్లాడి తెలుసుకునేవాడు.నేరుగా ఎప్పుడు దగ్గరుండి పిల్లలకు తండ్రి ప్రేమను పంచలేకపోయాడు.అయ్యో నా పిల్లల దగ్గర ఉండలేకపోతున్నానే.వారికి తండ్రి ప్రేమను పంచలేకపోతున్నావే అని అనుక్షణం మథన పడుతుండేవాడు.అలా పదేళ్ల గడిచిపోయింది.చాలా కాలం నిరీక్షణ పూర్తయ్యాక ఇంటికి వెళ్లే సమయం వచ్చింది.ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు.కుటుంబ సభ్యులు ఎయిర్పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు.ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్పై వెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలనకు వెళ్లిపోయాడు.విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి బోరున విలపిస్తు కుప్పకూలిపోయాడు.ఈ మనసును కదిలించే హృదయాన్ని ద్రవింపజేసే ఘటన జగిత్యాలలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల పట్టణంలోని మహాలక్ష్మినగర్కు చెందిన చౌటపల్లి

తరగతి చదువుతున్నాడు.తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌది అరేబియా వెళ్లారు.సోమవారం ఉదయం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు.ఇంట్లో తాగునీరు అయిపోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు.బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొన్నాడు.తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయాడు.మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని స్థానికులు కూడా కంటతడి పెట్టారు.



# జర్నలిస్టుల సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం సభ్యులు

*కాగజ్నగర్ , ప్రభాతవార్త :*

ఆదిలాబాద్ లోకసభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం కాగజ్నగర్కు వచ్చిన మత్స్య, పాడి పరిశ్రమ, డైరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం ఇచ్చారు. కరోనా సమయంలో కేంద్రం నిలిపివేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని, ఎప్పటి నుండో హామీకి పరిమితమవుతున్న ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని జర్నలిస్టులకు నిర్దిష్ట గౌరవ వేతనం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొనారు. ఈ సమస్యలను సంబంధిత శాఖ దృష్టికి తీసుకుపోతానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతి రాజేశ్వర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు టి. సురేందర్రావు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నీలి



సతీష్, కోశాధికారి జి.కృష్ణమోహన్గౌడ్, సభ్యులు ఎం.విష్ణుగౌడ్, నాగేందర్, జర్నలిస్టులు వి. వెంకన్న, జలీల్, జి.మహేష్, కృష్ణరాజుగౌడ్, అలిత్, సమీర్, ఖిజర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

## .. కేంద్ర మత్స్య,పశు సంవర్ధక, డైరీ శాఖ మంత్రి పురుషోత్తం జూపాల

*కాగజ్నగర్ టౌన్, ప్రభాతవార్త :*

కుమ్రం భీం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన లోకసభ ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మత్స్యశాఖ పశు సంవర్ధక శాఖ, డైరీ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల దాడానగర్ ప్రాంతంలోని కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. త్రిశూల్ పహాడ్ లక్ష్మీనారాయణ స్వామి వారిని దర్శించుకొని అనంతరం పటేల్ గార్డెన్లో నిర్వహించిన లోకసభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొని ముందుగా వివిధ సంఘాల నాయకులతో సమావేశమై వారు వచ్చినటువంటి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నేరేంద్ర మోదీ పరిపాలనలో జరుగుతున్నటువంటి అభివృద్ధిలో భాగంగా సర్పంచ్ని అడిగినప్పుడు నజ్రూల్నగర్ గ్రామపంచాయతీకి రోడ్ల కోసం కోటి రూపాయలు నిధులు ఎలర్జీజీఎస్ సీసీ రోడ్లు కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు ఉన్నటువంటి ముఖ్యమంత్రులే ప్రకటించింద్రు మేము 15 రూపాయలు ఇస్తే కిందిదాక సరిపోయేసరికి రూపాయలు మిగిలేవి అని వారు ఆ విషయాన్ని తెలుపుతూ నేరుగా ఢిల్లీ రూపాయి ఏసిన గ్రామ పంచాయతీకి నేరుగా రూపాయి వస్తుందని సర్పంచ్లకు రావల్సిన బిల్లుల కోసం ఎమ్మెల్యేల చుట్టు తిరిగకుండా నరేంద్ర మోదీ ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లో డబ్బులు వేస్తున్నారని అన్నారు. ఎంతో పారదర్శకమైన పాలన అందిస్తున్న జిల్లాలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు విషయానికి వస్తే రైతుల దగ్గర నుండి తక్కువ ధరలకు భూమిని తీసుకొని కొన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి కాలువలు తవ్వి రీదార్జ్ ప్రాజెక్టులు కట్టకుడా ప్రజలను మోసం చేసిన తీరుని గుర్తు చేశారు. ఇగ తెలంగాణ రాష్ట్రం విషయానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బంగారు తెలంగాణ ఏర్పడుతుందని ప్రజలందరూ ఆశతో ఉంటే సీఎం పదవిపై కూర్చొని కేసీఆర్ తన సొంత కుటుంబాన్ని బంగారు కుటుంబంగా ఏర్పాటు చేసుకుని తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, మన సిర్పూర్ తాలూకాలో అంబేద్కర్ సృజన స్రవంతి పేరు మీద ఉన్నటువంట ప్రాజెక్టుని ఇక్కడి నుండి కాళేశ్వరానికి తరలించి మన తాలూకాకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రం మంతట అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు కానీ ఎక్కడో పంజాబ్లో ముంబైలో అక్కడున్నటువంటి రైతులకు ఐదు లక్షల చెక్కులు ఇచ్చి అక్కడున్న రైతులను ఆదుకుంటూ అని చెప్పాడు అని ఎద్దేవ చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్స్థాయి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో శుభాయమానంగా హనుమాన్ శోభయాత్ర

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. శుభయాత్ర శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుండి పురవీధుల గుండా కొనసాగింది. శోభయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆంజనేయస్వామికి కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దార బోయిన నర్సింగ్ యాదవ్,ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,నాయకులు మేర శ్రీనివాస్,బండి స్వామి,హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు మహిళ మృతి

*కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :*

మండల కేంద్రానికి చెందిన పాల లక్ష్మ(55) మంగళవారం ఉదయం కూలి పనికి వెళ్లి ఎండ తీవ్రతకు అస్వస్థకు గురికాగా కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందింది. నిరుపేద మహిళ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండల కేంద్రంలో గత పది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ పక్షాన పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బ

## .. ఉత్తీర్ణతలో బాలికలదే పై చెయ్యి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సమితా ఇంద్రారెడ్డి 2023 మార్చిలో నిర్వహించిన ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షల ఫలితాలను వెల్లడించారు. జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 4 వేల మంది పరీక్షలకు హాజరు కాగా 3249 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా రాష్ట్రస్థాయిలో 81శాతంతో రెండ స్థానం సాధించింది. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 697 మంది విద్యార్థులు హాజరుకాగా 544 ఉత్తీర్ణత సాధించడంతో పాటు 78శాతంతో రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. అదే విధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో 4371 మంది విద్యార్థులు హాజరు కాగా 3227 మంది ఉత్తీర్ణత సాధించడంతో పాటు 74శాతం విద్యార్థులు హాజరుకాగా 521 మంది ఉత్తీర్ణత సాధించి 68శాతంతో రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో సాధించింది ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలటాపర్లువీరే... ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారు వారిలో.. 1) 985/1000 మార్కులతో ఎంజేపి కళాశాల విద్యార్థిని దీపిక బిస్వాస్2) 976/1000 మార్కులతో ఆసిఫాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి యశశ్రీ3) 973/1000 మార్కులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల జైనూర్ విద్యార్థి పెందూర్ రాజ 4) 969/1000 మార్కులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్నగర్ విద్యార్థి పవన్ కళ్యాణ్లు అత్యున్నత మార్కులు సాధించినట్లు తెలియజేశారు. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన కళాశాలలు : 1) మహాత్మా జ్యోతిబాపులే కళాశాల, గన్నారం, కాగజ్నగర్ (65/65)2) కేజీబీవి కళాశాల, దహెగాం (55/55)3) తెలంగాణ మైనార్టీ గురుకులం (బాలుర) బలగల, కాగజ్నగర్ (34/34)

# ఈ నెలాఖరులోగా గత సంవత్సరం రబీ సిఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

- రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా అధికారులు చూడాలి
- ధాన్యం డౌన్‌లోడింగ్ వేగవంతంగా జరిగేందుకు రైస్‌మిల్లర్లు సహకరించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, మే 09, ప్రభాతవార్త:** జిల్లాలోని రైస్ మిల్లర్లు గత ఏడాది 2021-22 రబీ సీజన్ పంటకు సంబందించి సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని మిల్లర్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. మంగళవారం పౌర సరపరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ (కస్టం మిల్లింగ్ రైస్) లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు అందజేత, రబీ దాన్యం కొనుగోలుపై ఐడిఓసి మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరపు 2021-22 రబీ సీజన్ పంటలకు సంబందించి సిఎంఆర్ ప్రాసెసింగ్, అప్పగింత లక్ష్యంను భారత ఆహార సంస్థ నెల పాటు పొడిగించిందన్నారు. ఈ నెలలో లక్ష్యం పూర్తి చేయకపోతే మిల్లర్లకు, ప్రభుత్వానికి నష్టం జరగుతుందన్నారు. వచ్చే 20 రోజుల దీనిపై దృష్టి సారించి లక్ష్యం పూర్తి చేయలన్నారు. అలాగే జిల్లాలో రబీ ధాన్యం



కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. దురదృష్టవశాత్తు వర్షాల వలన దాన్యం తడవడం పలితంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అర్థం చేసుకుంటూ సాధ్యమైనంత త్వరగా దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యాన్ని సాద్యమైనంత త్వరగా రైస్ మిల్లులకు తరలించేలా చూడలన్నారు. ఏదైనా దాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం పెద్ద ఎత్తున పోగుడడి ఉంటే వెంటనే వెహికల్ కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే క్లియన్ చేయాలని కలెక్టర్ పెర్కోన్నారు. దాన్యం కొనుగోలుతో పాటు ప్రాసెసింగ్ త్వరిగతిన అయ్యేలా రెవెన్యూ అధికారులు అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేయడంలో కీలక పాత్ర వహించాలన్నారు. ఈ నెలలో మొత్తం దాన్యం సేకరణ, ప్రాసెస్‌పై దృష్టి సారించాలని తహసీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. దాన్యం డౌన్‌లోడింగ్ వేగంగా జరిగేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా పౌర సరఫరాల అదికారి జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తహసీల్దార్‌లు, రైస్ మిల్లర్లు, వెహికల్ కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

# రూ.4886.92 కోట్లతో 2023-24 ఆర్థిక సంవత్సరానికి వార్షిక రుణ ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**కరీంనగర్ ప్రభాతవార్త:** 2023-24 సంవత్సరానికి రూ.4886.92 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన డిసిసి/డిఎల్ఆర్‌సి సమావేశంలో కలెక్టర్ పాల్గొని 2023-24 వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రుణ ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయం వాణిజ్యం, విద్య, గృహ రుణాలు మౌలిక సదుపాయాలు పునరుత్పాదక రంగాలకు రూ.4886.92 కోట్లు, ప్రాధాన్యత లేని రంగాలకు రూ.2595 కోట్లు కేటాయించినట్లు కలెక్టం తెలిపారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, పంటల సాగుకు అవసరమైన పెట్టుబడుల కోసం రుణాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం 216282 మంది రైతులకు రూ.2302.32 కోట్ల మేరకు పంట రుణాలు ఇవ్వనున్నట్లు, వ్యవసాయానికి టర్మ్ లోన్ కింద 9554 మందికి రూ.295.34 కోట్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది అన్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలకు సంబంధించి 11337 రైతులకు రూ.222.12 కోట్లు, వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు 1140 మంది రైతులకు రూ.94.99కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలకు 4432 రైతులకు రూ.664.59 కోట్లు, సూక్ష్మ సంస్థలకు 13873 యూనిట్లకు 277.41 కోట్లు, చిన్న సంస్థలకు 7349 యూనిట్లకు రూ.330.75 కోట్లు, మధ్యతరగతి సంస్థలకు 787 యూనిట్లకు 455.63 కోట్లు రుణాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. విద్యారుణాలు కింద 827 మందికి 40.50 కోట్లు, గృహ రుణాల కింద 1772 మందికి 176 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాల కోసం 444 యూనిట్లకు 17.52 కోట్లు, పునరుత్పాదక శక్తి కింద 487 యూనిట్లకు 9.74 కోట్లు, ఇతర ప్రాధాన్యతా లేని రంగాలకు రూ.2595 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన రుణాలు త్వరతిగతిన మంజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్టిక్ మేనేజర్ టీవీ సీతా రామాంజనేయులు, నాబార్డ్ ఏజీఎం ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మనోహర్‌రావు, ఆర్బిఐ ఏజీఎం బేహెరా, ఎస్బిఐ ఏజిఎం రవిశేఖర్, యూబిఐ, కెనరా బ్యాంక్ ఏజిఎంలు, బ్యాంకర్స్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం మండల పరిధిలో 122 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సిఎం కెసిఆర్ చిత్ర పటంతో కలిపి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు పెద్ద దిక్కు లాగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని, రాష్ట్రంలోపి పేదింటి ఆడబిడ్డల కన్నీరు తుడుస్తూ వారి తలపై అక్షింతలు చల్లి ఆనందం నింపుతున్న పథకం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, దొంత శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, జంగపల్లి సరోజన, బాదె అంజలీ దేవి, కన్నూరి సతీష్, కుమార్, కుమ్మరి శ్రీనివాస్, సాగంటి శంకర్, అయిత శివ కమార్, మేకల సదానందం, ఇంజపురి పులేందర్, రాకం లతా దామోదర్, జనగామ కవిత సరోజిని, నీల పద్మ గణేష్, ఎట్టి జ్యోతి రమేష్ తదితరులున్నారు.




# ఇంటర్ 2023 ఫలితాలలో విజయదుందుబి మోగించిన ట్రినిటి కళాశాలలు







**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలలో ట్రినిటి కళాశాలలు పెద్దపల్లి, కరీంనగర్ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందిస్తూ, చక్కటి ప్రణాళికతో ఉత్తమ దిశానిర్దేశంతో విద్యార్థులు సాధన వల్ల మాత్రమే ఈ ఫలితాలు సాధించడం సాధ్యమైందని తెలియజేశారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో కే.నిఖిత 990, ఎం.మానస 990, కే.అభిజ్ఞ 989, కే.వెన్నెల 989, జీ.కీర్తన్‌రెడ్డి 988, టి.మనోజ్ఞ 988, ఎం.అనూప్‌రెడ్డి, జె.రక్షిత 987 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో చంద్రశేఖర్ 989, ఐ.సాయిలక్ష్మిప్రసన్న 989, ఆర్.రిషిత 988, పీ.స్మరణి 988, పి.నాగజ్యోతి 988, వి.తేజశ్రీ 988, అక్షర 985, విజ్ఞేష్ 985 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో ఆర్.సాత్విక 986 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో సమేర అంజుమ్ 977, పి.ఐశ్వర్య 977, బి.ఆశ 965 మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో వి.అశ్రిత, ఎం.శ్రావ్య 467 మార్కులు, జి.హర్షిత, పి.రక్షేత, ఎం.లక్ష్మి ప్రసన్న, జి.మహలక్ష్మి, ఎస్.అభినయ, ఎస్.గణేష్ 466 మార్కులు, కే.నిస్సి జాస్పర్, వి.హారిక, టి.ప్రనవి, సుహీరా అశ్వాక్, ఆర్.శివాని, ఎం.శ్రీజ, కే.అఖిల, కే.వర్షిని, పి.శ్రీనిధి, పి.ప్రవళిక, బి.ప్రశాంత్ 465 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఎన్.గంగాశ్రీ 436 మార్కులు, కే.రాణి 435 మార్కులు, రిదా హర్శనఖ్ 434 మార్కులు, బుష్రా అయిమన్, సిహెచ్.శ్రీనిధి 433 మార్కులు, ఏ.వైష్ణవి, అతిఫా నుజహత్ 432 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో కే.పూజ 470 మార్కులు, సీఈసీ విభాగంలో డి.వర్శిని 489, బి.త్రిశ 481 మార్కులు సాధించారు. ఇంటర్ ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు ఇటీవల జెఈఈ మెయిన్స్‌లో కూడా మంచి ర్యాంక్స్ సాధించడం జరిగిందని తెలియజేశారు. రాబోయే నీట్, ఎంసెట్‌లో కూడా విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని చైర్మన్ తెలియజేశారు. బుధవారం ప్రకటించే ఎస్ఎస్‌సీ ఫలితాలలో 10,9,8,9.7 జీపీఏ సాధించిన విద్యార్థులకు మెరిట్ కాన్సక్షన్ ఇవ్వబడుతాయని తెలియజేశారు. అన్ని బ్రాంచీల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం, మార్కులు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించడం జరిగింది. ఈ అద్భుత ఫలితాలకు సహకరించిన అధ్యాపక బృందాన్ని కూడా అభినందించడం జరిగింది.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయఢంకా

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన ఇంటర్ 2023 ప్రథమ, ద్వితీయ ఫలితాలలో కరీంనగర్ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయఢంకా మ్రోగించారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలు శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బోకేలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్దంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో ఎంపిసి నందు పి.బిందు 990, బైపిసి నందు జి.రోషిని 989, ఎంఈసీ నందు జి.ఈశ్వర్‌తేజ 983, మొదటి సంవత్సర ఫలితాలలో ఎంపిసి నందు కే.విశ్వహరితాజ్ 466, కె.స్నిగ్ధ 466, కె.అక్షయ 466, బైపీసీ నందు ఎం.సిరివెన్నల 435, ఎంఈసీ నందు టి.హారిక 479, సిఈసి నందు జె.ప్రశాంత్ 491 మార్కులు సాధించారు. అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ ఘన విజయంలో పాలు పంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్ మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఎజిఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

